www.prajasakti.com
ప్రజాశక్తి
శనివారం 3 డిసెంబర్ 2022
5
వైఎస్ఆర్

5న కర్నూల్‌లో రాయలసీమ గర్జన

కడప అర్బన్ : కర్నూలులో హైకోర్టు ఏర్పాటు చేయాలని జెఎసి ఆధ్వర్యంలో ఈనెల 5 నిర్వహించే చలో కర్నూల్ విజయవంతం చేయాలని వైసిపి కడప, అన్నమయ్య జిల్లాల అధ్యక్షులు సురేష్ బాబు, గడికోట శ్రీకాంత్ రెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం ఆర్అండ్‌బి అతిథి గృహంలో చలో కర్నూల్ రాయలసీమ గర్జన పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వికేంద్రీకరణ ఎంత ఆవశ్యకత ఉందో సుప్రీం కోర్టు స్పష్టం చేసిందని పేర్కొన్నారు. శ్రీకృష్ణ కమిటీ, శ్రీ బాగ్ ఒడంబడిక ప్రకారం గతంలోనే చెప్పిందని తెలిపారు. రాయలసీమ ప్రజల మనోభావాలను గుర్తుంచుకొని అప్పట్లోనే సీమను అభివృద్ధి చేయాలని నివేదికలు ఇచ్చారని పేర్కొన్నారు. గత ప్రభుత్వం లో సీమలో హైకోర్టు ఏర్పాటు చేయాలన్న ఆలోచన కూడా చేయలేదని తెలిపారు. దీనిపై సమాధానం చెప్పకుండా హైకోర్టు ఏర్పాటు ను వ్యతిరేకించడం దారుణమని చెప్పారు. సీమ లో పుట్టిన ప్రతి ఒక్కరు రాయలసీమ గర్జన ను విజయవంతం చేయాలని కోరారు.

అభివృద్ధి కోసం ఎన్ని నిధులైనా
కేటాయిస్తా

పర్యాటక కేంద్రంగా 'చిత్రావతి'
లింగాలను పచ్చగా చూడాలన్నదే వైఎస్ఆర్ ఆకాంక్ష
బోటింగ్, లేక్‌వ్యూ రెస్టారెంట్, పార్కు ప్రారంభంలో సిఎం జగన్

ప్రజాశక్తి-పులివెందుల టౌన్/ కడప

అభివృద్ధి కోసం ఏ ప్రాంతానికైనా ఎన్ని నిధులైనా మంజూరు చేస్తానని ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. రెండు రోజుల జిల్లా పర్యటనలో భాగంగా శుక్రవారం లింగాల మండలం పార్నపల్లె పరిధిలోని చిత్రావతి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌కు చేరుకుని అక్కడ పర్యాటక శాఖ ద్వారా అభివృద్ధి చేసిన పలు నిర్మాణాలకు ప్రారంభోత్సవం చేశారు. రూ.4.1 కోట్ల పాడా నిధులతో అధునాతనంగా నిర్మించిన వైఎస్ఆర్ లేక్‌వ్యూ రెస్టారెంట్, పార్కుతో పాటు రూ.1.5 కోట్ల పాడా నిధులతో ఏర్పాటు చేసిన 4 సీట్ల స్పీడ్ బోట్, 18 సీట్ల ఫ్లోటింగ్ జెట్టీ పర్యాటక బోటింగ్ సిస్టమ్‌కు సంబంధించిన శిలాఫలకాలను ముఖ్యమంత్రి ఆవిష్కరించారు. లేక్‌వ్యూ పార్కులో ఏర్పాటు చేసిన దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్.రాజశేఖర్‌రెడ్డి విగ్రహాన్ని ముఖ్యమంత్రి ఆవిష్కరించారు. అనంతరం వైఎస్ఆర్ లేక్‌వ్యూ రెస్టారెంట్‌లో పర్యాటకుల కోసం అధునాతనంగా నిర్మించిన అతిథి గృహాలను ప్రారంభించిన సిఎం అక్కడే కొద్దిసేపు సేపు లేక్‌వ్యూ పాయింట్‌లోనుండి రిజర్వాయర్‌లో జలకలను, చుట్టూ ఆహ్లాదకరమైన పచ్చటి కొండల అందాలను తిలకిస్తూ.. అక్కడి పిల్ల గాలులను ఆస్వాదిస్తూ కొద్దిసేపు సేద తీరారు. పర్యాటక శాఖ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన పాంటున్ బోటులో కూర్చుని రిజర్వాయర్ జలాల్లో ముఖ్యమంత్రి కొద్దిసేపు షికారు చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ ప్రసిద్ధ పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు ఈ ప్రాంతం ఎంతో అనువైనదని తెలిపారు. ఇక్కడ అన్ని రకాల వనరులు సమృద్ధిగా ఉన్నాయని సంతోషం వ్యక్తం చేశారు. జాతీయ స్థాయిలో పర్యాటకులను ఆకర్షించేలా పర్యాటక శాఖ ద్వారా సిబిఆర్. ప్రాంతాన్ని మరింత అభివృద్ధి చేస్తామన్నారు. అనంతరం లింగాల మండల వైసిపి నాయకులతో నిర్వహించిన సమావేశంలో సిఎం మాట్లాడుతూ మండలం కరువు మండలంగా ఉండేదని, ఈ మండలాన్ని పచ్చగా చూడాలని దివంగత నేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఆకాంక్ష అన్నారు. ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలనే ఉద్దేశంతో పూర్తి సామర్థ్యాన్ని నీటిని నిల్వ చేస్తున్నామన్నారు. ఈ ప్రాంతాన్ని పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దామన్నారు. ఎక్కడైనా గ్రామాలలో సమస్యలు ఉంటే తమ దృష్టికి తేవాలని కోరారు. గ్రామాల వారీగా నాయకులు వ్యక్తిగత, గ్రామ సమస్యలను ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. స్పందిస్తూ కడప పార్లమెంటు అవినాష్ రెడ్డిని వాటన్నిటిని పరిశీలించి పంపాలని సూచించారు. శనివారం ఉదయం పులివెందులలో తన వ్యక్తిగత కార్యదర్శి రవిశంకర్ యాదవ్ కుమార్తె వివాహ కార్యక్రమంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పాల్గొననున్నారు. రాత్రికి ఇడుపులపాయలో సిఎం బస చేశారు. కార్యక్రమంలో జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి ఆదిమూలపు సురేష్, ఉప ముఖ్యమంత్రి అంజాద్ బాషా, కడప పార్లమెంట్ సభ్యులు అవినాష్‌రెడ్డి, ఎమ్మెల్యేలు కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి, పెద్దారెడ్డి, కలెక్టర్ వి.విజయ్ రామరాజు, ఎస్పీ అన్బురాజన్, సిఎం సెక్రటరీ ధనుంజయ రెడ్డి, సిఎం ఒఎస్‌డి కృష్ణమోహన్ రెడ్డి, టూరిజం ఎమ్‌డి కన్నబాబు, పాడా ఒఎస్‌డి అనిల్ కుమార్‌రెడ్డి పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ముఖ్యమంత్రి జగన్

బోటింగ్ సిస్టమ్‌కు సంబంధించిన శిలాఫలకాలను ఆవిష్కరిస్తున్న ముఖ్యమంత్రి

ముఖ్యమంత్రికి నాయకుల స్వాగతం

జిల్లాలో రెండు రోజుల పర్యటనలో భాగంగా కడప విమానాశ్రయం చేరుకున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధుల ఘన స్వాగతం పలికారు. ఎమ్మెల్సీ డిసి గోవిందరెడ్డి, జడ్పీ చైర్మన్ అమర్నాథ్‌రెడ్డి, కడప మేయర్ సురేష్ బాబు, రాయచోటి ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి, మైదుకూరు ఎమ్మెల్యే రఘురామిరెడ్డి, ప్రొద్దుటూరు ఎమ్మెల్యే రాచమల్లు శివ ప్రసాద్ రెడ్డి, బద్వేలు ఎమ్మెల్యే దాసరి సుధ, రైల్వే కోడూరు ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు, శాసన మండలి ప్రభుత్వ విప్ వెన్నపూస గోపాల్ రెడ్డి, ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు ఇరగంరెడ్డి తిరుపాల్‌రెడ్డి, ముఖ్యమంత్రికి స్వాగతం పలికిన వారిలో ఉన్నారు.

ఎగుమతి కూలి రేట్లు పెంచాలి

మోకాళ్లపై హమాలీల నిరసన

ప్రజాశక్తి- కడప అర్బన్

రాష్ట్రంలోని 29 బేవరేజ్ డిపోలలో పని చేస్తున్న హమాలీ కార్మికులకు ఎగుమతి కూలి రేట్లు పెంచాలని ఎపిఎస్‌బిసిఎల్ హమాలీల యూనియన్ డిపో గౌరవాధ్యక్షులు వెంకట సుబ్బయ్య డిమాండ్ చేశారు. శుక్రవారం ఐఎంఎల్ గోడౌన్ ఎదుట హమాలీలు మోకాళ్లపై కూర్చుని నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు ఎన్. వెంకట సుబ్బారెడ్డి, కడప డిపో గౌరవ అధ్యక్షులు పి. వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ ఎగుమతి కూలి రేటు పెంచాలని కుదుర్చుకున్న ఒప్పందం 2021 అక్టోబర్‌కు పూర్తయిందని తెలిపారు. దాదాపు 13 నెలలు పూర్తయినా రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోకుండా నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరించడం దారుణమని చెప్పారు. కార్మికులను మరింత అప్పుల ఊబిలోకి నెట్టొదన్ని విజ్ఞప్తి చేశారు. ధరలు మాత్రం రోజురోజుకూ పెరుగుతన్నాయని రెక్కాడితే గాని డొక్కాడని పరిస్థితిలో కార్మికులు ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కనీసం నిత్యవసర సరుకులు కొనలేని పరిస్థితుల్లో కార్మికులు ఉన్నారని పేర్కొన్నారు. ఏపీ బీసీఎల్ యాజమాన్యం స్పందించి తక్షణమే రూ.7 ఉన్న ఎగుమతి కూలిని రూ.10కి పెంచాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో భవిష్యత్తులో ఆందోళన కార్యక్రమాలు కొనసాగిస్తూనే సమ్మెకు వెళతామని హెచ్చరించారు. కార్యక్రమంలో డిపో ప్రధాన కార్యదర్శి ఆర్. సుబ్బరాయుడు, కోశాధికారి ఎల్. మనోహర్ రెడ్డి, ఉపాధ్యక్షులు కె. రఘురామయ్య, కార్యదర్శి రెడ్డి ప్రసాద్, కమిటీ సభ్యులు ఎన్. సుబ్బారెడ్డి, ఎ. నరేష్ పి. ఓ. కొండారెడ్డి, ఆర్.భరత్ కుమార్ రెడ్డి, యు. వేణుగోపాల్ రెడ్డి, డిపో కార్మికులందరూ పాల్గొన్నారు.

మోకాళ్లపై నిరసన తెలియజేస్తున్న హమాలీ కార్మికులు

ఆస్పత్రులపై చర్యలు తీసుకోవాలి : డివైఎఫ్ఐ

ప్రజాశక్తి కడప అర్బన్

జిల్లాలో ఫార్మాసిస్టులు లేకుండా నడుస్తున్న మెడికల్ షాపులు, ఆస్పత్రుల్లో మందులు విక్రయిస్తున్నారని, అటువంటి వాటిపై అధికారులు తనిఖీలు నిర్వహించి చర్యలు తీసుకోవాలని డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ముడియం చిన్ని, వీరనాల శివకుమార్ డిమాండ్ చేశారు. శుక్రవారం కడపలో స్థానిక జిల్లా కార్యాలయంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రతి మెడికల్ దుకాణం, ఆస్పత్రి, క్లినిక్‌లలో బి.ఫార్మసీ, ఎం.ఫార్మసీ చదివిన అర్హత కలిగిన ఫార్మాసిస్టులను నియమించుకోవాలని పేర్కొన్నారు. వారికి అధిక జీతాలు చెల్లించాల్సి వస్తుందని చాలా వరకు అర్హత లేని వారిని పెట్టుకొని మందులు విక్రయిస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని తెలిపారు. కార్పొరేటు మెడికల్ ఫార్మసీలలోనూ డిగ్రీ విద్యార్హతలతో షాపులో పెట్టుకుంటున్నారని పేర్కొన్నారు. నిషేధిత మాత్రలు కూడా అనధికారికంగా విక్రయిస్తున్నారని వాపోయారు. అధికారుల తనిఖీ లోపం స్పష్టంగా ఉందని చెప్పారు. నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న వాటి పై చర్యలు తీసుకోవాలని, లేనిపక్షంలో డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు. సమావేశంలో నగర అద్యక్షులు షాకీర్,నగర ఉపాధ్యక్షులు విజయ్ పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న శివకుమార్

నేడు విభిన్న ప్రతిభావంతులకు బహుమతులు

ప్రజాశక్తి - కడప అర్బన్

హెలన్ కెల్లర్స్ బధిరుల ఉన్నత పాఠశాల, పునరావాస కేంద్రం వారు అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం బహుమతులు ప్రదానం చేస్తామని కరస్పాండెంట్ పి. దౌలత్‌ఖాన్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. విద్యార్థులకు జిల్లా స్థాయి ట్యాలెంట్ సర్చ్ పోటీలు నిర్వహించామని అందులో భాగంగా చిత్రలేఖన పోటీల్లో షరీఫ్, మధుప్రియ, దేవకి, టిప్పుసుల్తాన, టి.శిరీష, టి.సి.మస్తాన్‌వల్లి, దేశభక్తి గీతాల పోటీల్లో ఎల్.నందీశ్వరరెడ్డి, ఎ.రిజ్వాన్‌ఖాన్, ఎ.వీర అనుషా, కె.పూజ విజేతలుగా నిలిచారని పేర్కొన్నారు. వీరికి 3న సర్టిఫికెట్లను హెలన్ కెల్లర్ బధిరుల పాఠశాలలో అందజేస్తామన్నారు.

ఉచిత దంత వైద్య పరీక్షలు

ప్రజాశక్తి-కలసపాడు

బియాన్ మల్టీ స్పెషల్ ఆస్పత్రి వైద్యులు చిత్తా రవిప్రకాష్‌రెడ్డి పర్యవేక్షణలో కరస్పాండెంట్, చిత్తా రాజశేఖర్ రెడ్డి, ప్రిన్సిపల్ చిత్తా ప్రభావతి ఆధ్వర్యంలో స్థానిక సెయింట్ ఆంటోనీ ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాలలో సుమారు 150 మంది విద్యార్థులకు శుక్రవారం ఉచిత దంత వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా మేనేజింగ్ ట్రస్టీ సన్నీ మాట్లాడుతూ మారుమూల ప్రాంతాలైన కలసపాడు, కాశినాయన, పోరుమామిళ్ల మండలాల్లోని విద్యార్థుల కోసం వైద్య శిబిరం ఏర్పాటు చేశామని చెప్పారు. అనంతరం డాక్టర్ ఎ. సాయినాథ్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు ఎక్కువగా చాక్లెట్స్, ఇంకా తీపి పదార్థాలు తినడం వల్ల, పళ్లు పుచ్చిపోతాయని చెప్పారు. మనం తినే ఆహారం పౌష్టికాహారంగా ఉండేలా చూసుకోవాలన్నారు. కార్యక్రమంలో దంత వైద్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సోషల్ మీడియా కో-ఆర్డినేటర్‌గా మల్లెం

ప్రజాశక్తి - కడప

సోషల్ మీడియా కో-ఆర్డినేటర్ గా మల్లెం విజయభాస్కర్‌ను నియమిస్తూ ఎఐసిసి ఎస్‌సి డిపార్ట్‌మెంట్ చైర్మన్ రాజేష్ నియామక పత్రాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా మల్లెం విజయ భాస్కర్ మాట్లాడుతూ. దేశంలో ఎస్‌సి, ఎస్‌టి దళితులపై జరుగుతున్న అన్యాయాలపై పోరాటం చేస్తా మన్నారు. పార్టీ కార్యక్రమాలను ఎప్పటికప్పుడూ సోషల్ మీడియా ద్వారా ప్రజల్లోకి తీసుకెళ్తామన్నారు. తనకు సహకరించి అవకాశం కల్పించిన పిసిసి మీడియా చైర్మన్ తులసి రెడ్డికి, రాష్ట్ర ఎస్సీ సెల్ చైర్మన్ కొరివి వినయ్ కుమార్‌కు, నజీర్ అహ్మద్, నీలి శ్రీనివాసరావుకు కృతజ్ఞతలు తెలిపారు.



జగ్గిరెడ్డికి ఘన స్వాగతం

ప్రజాశక్తి-అట్లూరు

బి.ఆర్. అంబేద్కర్ జిల్లా కొత్తపేట నియోజకవర్గం ఎమ్మెల్యే, ప్రభుత్వవిప్ చెర్ల జగ్గిరెడ్డి తిరుపతి నుంచి ప్రారంభించిన పాదయాత్ర శుక్రవారం అట్లూరు మండలానికి చేరుకుంది. వైసిపి జిల్లా కార్యవర్గ సభ్యుడు అందూరి రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో అటవీ శాఖ డైరెక్టర్ మల్లికార్జున్‌రెడ్డి, వైసిపి కార్యవర్గ సభ్యులు మాధవరెడ్డి, బద్వేల్ మున్సిపల్ చైర్మన్ రాజగోపాల్‌రెడ్డి , నాయకులు రెడ్డయ్య , రమణయ్య, పెంచల్‌రెడ్డి, డీలర్ కృష్ణారెడ్డి ఘనంగా స్వాగతం పలికారు. వైఎస్ఆర్ విగ్రహాలకు పూలమాలలు వేసి అనంతరం పాదయాత్ర పాదయాత్ర ప్రారంభించారు. మధ్యలో కడప ఎంపీ అవినాష్ రెడ్డి, కడప మేయర్ సురేష్ బాబు పాదయాత్రకు సంఘీభావంగా పాల్గొన్నారు.

జగ్గిరెడ్డికి స్వాగతం పలుకుతున్న మండల నాయకులు

విద్యార్థులకు బహుమతులు పంపిణీ

ప్రజాశక్తి - కడప

రాజ్యాంగ వారోత్సవలో భాగంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి విజేతలకు సీనియర్ సివిల్ జడ్జి ఎస్. కవిత బహుమతులు అందజేశారు. జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ మోడల్ స్కూల్ నందు న్యాయ విజ్ఞాన సదస్సు, వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాజ్యాంగ దినోత్సవ ప్రాముఖ్యతను తెలియజేశారు. కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ మోడల్ స్కూల్ హెచ్‌ఎం, ఉపాధ్యాయులు, విద్యార్థులు, పారా లీగల్ వాలంటరీ అరుణ కుమారి పాల్గొన్నారు.

పరస్పర సహకారంతోనే అభివృద్ధి

ప్రజాశక్తి-కలసపాడు

అధికారులు, సిబ్బంది అందరూ పరస్పర సహకరి ంచుకుంటూ విధులు నిర్వహిస్తేనే మండలాభివృద్ధి సాధ్యమవుతుందని ఎంపిపి బోదనబోయిన నిర్మల నారాయణ పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో ఎంపిపి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ముందుగా గడిచిన మూడు నెలల్లో జరిగిన అభివృద్ధి పనులపై సమీక్షించారు. మౌలిక వసతులు, అభివృద్ధి పనులపై ఆయా శాఖాధి కారులు క్లుప్తంగా వివరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ సుధా రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ సచివాలయాల్లో నిర్వహించే ప్రతి విషయాన్ని స్థానిక సర్పంచులకు తెలియజేయాల్సిన బాధ్యత కార్యదర్శికి ఉందని చెప్పారు. సచివాలయాల్లో వాలంటీర్లపై ఒత్తిడి తేకుండా ఎవరి పనులు వారు చేసుకుంటూ పోవాలన్నారు. సచివాలయ వ్యవస్థ వచ్చినప్పటి నుంచి సర్పంచ్‌లు లేకుండానే ఇష్టా నుసారంగా వ్యవహరించడం సరికాదని తెలిపారు. ఈ విషయం ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి మండలం అన్ని విధాలుగా అభివృద్ధి పథంలో నడిచేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపిడిఒ ఉప మండలాధ్యక్షులు అనకర్ల భాస్కర్‌రెడ్డి, వావిళ్ల మల్లిక, జడ్‌పిటిసి అంకనగురివిరెడ్డి, ఎఇ అల్లా, ప్రకాష్, పిఆర్ ఎఇ హసీనా, సర్పంచులు శివలీల, రమణమ్మ, నవీన్, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ హరిప్రియ ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న హౌసింగ్ ఎఇ

వ్యవసాయేతర రంగాలపై దృష్టి

ప్రజాశక్తి-చింతకొమ్మదిన్నె

యువతను వ్యవసాయేతర రంగాల వైపు దృష్టి సారించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ సంబటూరు ప్రసాద్ రెడ్డి కోరారు. శుక్రవారం ఆయన ఊటుకూరులోని కృషి విజ్ఞాన కేంద్రాన్ని సందర్శించి సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం కెవికె సమన్వయకర్త డాక్టర్ వీరయ్య మాట్లాడుతూ పత్తిలో గులాబీ రంగు పురుగు, సమగ్ర యాజమాన్యం, మొక్కజొన్నలో కత్తెర పురుగు, వేరు శనగలో బెలుకు ఉపయోగం నూతన టమోటా వంగడాలు, జామలో నులి పురుగుల సమగ్ర సస్యరక్షణ వంటి వాటిపై వివరించారు. గ్రామాల్లోని యువతను పుట్టగొడుగుల పెంపకం, చిరుధాన్యాలకు విలువ జోడింపు, నర్సరీలో మొక్కల పెంపకం, వర్మి కంపోస్ట్ తదితర వాటిపై నైపుణ్య శిక్షణలు ఇస్తున్నామని తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రకృతి వ్యవసాయానికి అత్యధిక ప్రాధాన్యతస్తున్నారని వారు తెలియజేశారు, కెవికె శాస్త్రవేత్తలు కూడా రైతులకు ప్రకృతి వ్యవసాయంపై ఎప్పటికప్పుడూ సలహాలు సూచనలు అందజేస్తున్నామని వివరించారు. కార్యక్రమంలో శాస్త్రవేత్తలు మురళీకృష్ణ, చంద్రిక, విజయలక్ష్మి సలహాలు సూచనలు అందజేశారు.

శాస్త్రవేత్తలతో మాట్లాడుతున్న సంబటూరు ప్రసాద్‌రెడ్డి

బెర్లిన్ విశ్వవిద్యాలయంతో వైవీయూ ఒప్పందం

ప్రజాశక్తి - కడప అర్బన్

యోగి వేమన విశ్వవిద్యాలయం తెలుగు శాఖబెర్లిన్ (జర్మనీ)లోని ఎస్ఆర్‌హెచ్ విశ్వవిద్యాలయంతో అవగాహన ఒప్పందం చేసుకుంది. భాషా శాస్త్రం, సాహిత్యం, భాష నవీకరణ, డిజిటలైజేషన్‌కు సంబంధించిన అంశాలలో పరస్పర సహకారంతో పరిశోధనలు చేయడానికి వీలు కల్పిస్తూ అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నామని, వి సి ఆచార్య మునగల సూర్య కళావతి ఆశాభావం వ్యక్తం చేశారు. పరిశోధక విద్యార్థులకు పర్యవేక్షకులుగా వ్యవహరించడానికి, సంయుక్తంగా అంతర్జాతీయ సదస్సులు నిర్వహించడానికి, పరిశోధనకు సంబంధించిన నిధులను సమకూర్చుకోవడానికి కలిసి కృషి చేయడానికి ఒప్పందం ఉపయోగపడుతుందన్నారు. విద్యార్థులు ఉద్యోగాలకు పనికొచ్చే ఇంటర్న్‌షిప్‌లు విదేశాల్లో చేసుకోవడానికి వీలుపడుతుందని చెప్పారు. కార్యక్రమంలో తెలుగు శాఖ అధ్యాపకులు ఆచార్య టి. రాంప్రసాద్ రెడ్డి, డాక్టర్ పి.రమాదేవి, జి.పార్వతి పాల్గొన్నారు.

బాల్యవివాహాలు చట్టరీత్యా నేరం

ప్రజాశక్తి- కడప అర్బన్

బాల్యవివాహాలు చట్ట రీత్యా నేరమని మహిళా శిశు సంక్షేమ శాఖ వన్ స్టాప్ సెంటర్ కౌన్సిలర్ పి.వి. సునీత అన్నారు. శుక్రవారం మహిళా కళాశాలలో మహిళా సాధికారికత విభాగం ఆధ్వర్యంలో బాల్య వివాహాలు- దుష్పరిణామాలు అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాల్య వివాహాలు ఎక్కడ జరిగిన సమాచారం ఇవ్వాలని పేర్కొన్నారు. ప్రిన్సిపల్ డాక్టర్ పి సుబ్బలక్షుమ్మ మాట్లాడుతూ బాల్యవివాహాలను అరికట్టాలని ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుందని చెప్పారు. అమ్మాయిలు అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. కార్యక్రమంలో మహిళా సాధికారిక సమన్వయకర్త నాగరత్నమ్మ, సుజాత, అధ్యాపకులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న పి.వి. సునీత

వివాహ వేడుకల్లో వైసిపి నాయకులు

కడప సిటీ : ఎపిఎస్ ఆర్‌టిసి చైర్మన్ దుగ్గాయపల్లి మల్లికార్జునరెడ్డి కుమార్తె వివాహం వేడుకలకు జిల్లాకు చెందిన వైసిపి సీనియర్ నాయకులు మన్యం నాగేశ్వర్‌రెడ్డి, పెద్దపుత్త ఈశ్వర్‌రెడ్డి హాజరయ్యారు. వధువరులను ఆశీర్వదించారు.

ఆర్‌టిసి చైర్మన్‌తో నాగేశ్వర్‌రెడ్డి, ఈశ్వర్‌రెడ్డి

మహిళకు అరుదైన రక్తదానం

కడప అర్బన్ : శ్రీ అక్షయ ఆసుపత్రిలో మహిళ ఎల్లమ్మకి అరుదైన రక్త గ్రూప్ ఎబి విఆర్ నెగటివ్ అవసరం కాగా ఖున్ కా రిష్టా చైర్మన్ ఎం.తారిఖ్ అలీని సంప్రదించారు. ఆయన వెంటనే తమ సంస్థ వాట్సాప్ గ్రూప్ లో మెసేజ్ చేయగా ఖలీల్ అనే వ్యక్తి స్పందించి రక్తదానం చేశారని తెలిపారు. రక్తదాతకు, తారిఖ్ అలీకి మహిళ కుటుంబ సభ్యులు కృత్ణతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖున్ కా రిష్టా చైర్మేన్ మాట్లాడుతూ ఖలీల్ ఇప్పటికే 55 సార్లు అత్యవసర సమయాల్లో రక్తదానంతో పాటు రక్తకణాలు దానం చేయడం అభినందనీయమని పేర్కొన్నారు. రక్తకణాలు దానం చేయడానికి యువకులు ధైర్యంగా ముందుకు రావడం శుభపరిణామమన్నారు. డెంగీ, మలేరియా టైఫాయిడ్ లాంటి జ్వరాలు విజృంభిస్తున్నా తరుణంలో రక్తం చాలా అవసరమవుతుందని, యువత ముందుకు రావాలని సూచించారు.

ఇంటిని కూల్చడం దారుణం

ప్రజాశక్తి - కడప అర్బన్

ఆలాంఖాన్ పల్లిలో 40 ఏళ్ల నుంచి నివాసముంటున్న బండే సద్దాం ఉస్సేన్ ఇంటిని కడప తహశీల్దార్ కూల్చడం దారుణమని టిడిపి జిల్లా అధికార ప్రతినిధి, దూదేకుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు మన్నూర్ అక్బర్ అన్నారు. శుక్రవారం కూల్చివేసిన ఇంటిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేద మైనారిటీ కుటుంబానికి చెందిన సద్దాహుసేన్ కూలీ పని చేసుకుని జీవనం సాగిస్తున్నారని తెలిపారు. అనారోగ్యంతో బాధపడుతున్న తల్లిని, భార్యా బిడ్డలను వచ్చే కూలీతో పోషిస్తున్నాడని పేర్కొన్నారు. 40 ఏళ్లుగా నివాసం ఉంటున్న ఇంటిని ఎలాంటి నోటీసు ఇవ్వకుండా కూల్చివేయడం పాశవికమని వాపోయారు. చట్ట పరంగా వారికి హక్కు కల్పించి ప్రభుత్వ గృహాన్ని మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పోరాట సమితి కడప ప్రధాన కార్య దర్శి నజీర్, సుబ్రహ్మణ్యం, సుభాన్ బాషా పాల్గొన్నారు.

కూల్చిన ఇంటిని పరిశీలిస్తున్న మన్నూరు అక్బర్

రేపు దూదేకుల జిల్లా కార్యవర్గ సమావేశం

ప్రజాశక్తి- కడప అర్బన్

దూదేకుల జిల్లా కార్యవర్గ సమావేశం ఈనెల 4న ఎర్రముక్కపల్లెలోని దూదేకుల భవన్‌లో నిర్వహించనున్నట్లు నిర్వహిస్తున్నట్లు జిల్లా నూర్ బాష సంఘం అధ్యక్షులు రాజకిషోర్ బాబు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఉదయం 10 గంటలకు సభ్యులు హాజరై జయప్రదం చేయాలని తెలిపారు.

'ఆకేపాటి'కి మాతృ వియోగం

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

జిల్లా పరిషత్ చైర్మన్ ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డి మాతృమూర్తి ఆకేపాటి అనసూయమ్మ హైదరాబాదులో శుక్రవారం మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఆమె అంత్యక్రియలు శనివారం ఆకేపాడు ఎస్టేట్ వద్ద మధ్యాహ్నం రెండు గంటలకు నిర్వహిస్తున్నామన్నారు. అనసూయమ్మ మృతి చెందిన వార్త తెలియగానే ఆకేపాడు గ్రామ పంచాయతీలో విషాద ఛాయలు నెలకున్నాయి.

ప్రతి ఒక్కరూ పరిశుభ్రత పాటించాలి

ప్రజాశక్తి - వేంపల్లె

మందు పిచికారీ చేస్తున్న వైద్య సిబ్బంది

ప్రతి ఒక్కరూ పరిశుభ్రతను తప్పనిసరిగా పాటించాలని మలేరియా సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య సూచించారు. మండలంలోని ముత్తుకూరు గ్రామంలో శుక్రవారం ఆయన డ్రైడేను నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్య సిబ్బంది వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించారు. నీరు నిల్వ ఉన్న చోట అబేట్ ద్రావణాన్ని పిచికారీ చేశారు. మలేరియా వ్యాధిపై అవగాహన కల్పించేందుకు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఆరోగ్య కార్యకర్త లక్ష్మీదేవి, ఎంఎల్‌హెచ్ హాజిరా, ఆశా కార్యకర్త సరస్వతి పాల్గొన్నారు.

అందరి మన్ననలు పొందాలి : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - మైదుకూరు

ఏ వ్యాపారంలోనైనా అందరి మన్ననలు పొందితేనే అభివృద్ధి సాధ్యమని ఎమ్మెల్యే ఎస్.రఘురామిరెడ్డి సూచించారు. మైదుకూరు మున్సిపాలిటీ పరిధిలోని కడప రోడ్డులో నూతనంగా నిర్మించిన ఫార్మర్స్ హౌస్ రెస్టారెంట్‌ను శుక్రవారం ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మాచునూరు చంద్ర, మార్కెట్ యార్డ్ చైర్మన్ అన్నపురెడ్డి శ్రీమన్నారాయణరెడ్డి, మహిళా అధ్యక్షురాలు పల్లపోతుల కిరణ్మయి, నాయకులు పాల్గొన్నారు.

రెస్టారెంట్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రఘురామిరెడ్డి

రేపు ఉచిత మెగా న్యూరో వైద్య శిబిరం

ప్రజాశక్తి - వేంపల్లె

ఈనెల 4న ఉదయం 10నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు స్థానిక శ్రీవాసవి కన్యకాపరమేశ్వరి దేవాస్థానంలో (అమ్మవారిశాల)లోఉచిత మెగా న్యూరో వైద్య శిబిరం ఏర్పాటు చేసినట్లు ఆవోపా అధ్యక్షులు పుల్లగూర గోవర్ధన్, ఉపాధ్యక్షులు బైరిశెట్టి సునీల్‌కుమార్ శుక్రవారం ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. కడపకు చెందిన నవీన్ న్యూరో కేర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో డాక్టర్ ఎస్‌వి నవీన్‌ప్రసాద్ (న్యూరాలజిస్ట్), డాక్టర్ పి.సతీష్‌కుమార్‌రెడ్డి (సీనియర్ కన్సల్టెంట్ ఫిజియోథెరపిస్ట్)చే ఉచితంగా వైద్యం చేస్తున్నట్లు తెలిపారు. అవసరమైన మందులు కూడా ఉచితంగా ఇస్తున్నామన్నారు. రూ.2వేలు విలువగల ఎముకల సాంద్రత పరీక్ష, రూ.2వేలు విలువగల నరాల పటుత్వ పరీక్ష, షుగర్ పరీక్షలు ఉచితంగా చేయనున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.

బోర్డ్ ఆఫ్ ట్రస్టీస్ మెంబర్‌గా మహ్మద్ రఫీ నియామకం

ప్రజాశక్తి - జమ్మలమడుగు రూరల్

డాక్టర్ మహమ్మద్ రఫీ

పట్టణానికి చెందిన డాక్టర్ కొట్టాల మహమ్మద్ రఫీ యుఎస్ఎ క్రోన్ యూనివర్సిటీ ఇంటర్నేషనల్‌లో బోర్డ్ ఆఫ్ ట్రస్టీస్‌లో మెంబర్, విజిటింగ్ ప్రొఫెసర్‌గా నియమితులయ్యారు. ఆ మేరకు రఫీ విలేకరులతో మాట్లాడుతూ తాను పర్యావరణ శాస్త్రంలో డాక్టరేట్ సాధించానని తెలిపారు. బోధన, పరిశోధనలో జాతీయ, అంతర్జాతీయ వేదికలపై విద్యార్థులకు అవగాహన కల్పించడమే కాక వర్చువల్ యూనివర్సిటీ, ఇన్నోజెన్ గ్రూప సంస్థల అధిపతిగా ఉన్నానన్నారు. యుఎస్ఎ క్రోన్ యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్‌చే తనకు నియామకపత్రం మెయిల్ ద్వారా అందిందన్నారు. ఎంటర్ పెన్ని వర్షిప్ అభివృద్ధికి యూనివర్సిటీ రిజిస్టార్ ప్రొఫెసర్ ఆర్ హఫీజ్‌బాషా పర్యవేక్షణలో తోడ్పాటు అందిస్తానన్నారు. తన అభివృద్ధికి కారణమైన తల్లిదండ్రులకు, అన్నయ్య కొట్టాల మహబూబ్ బాషాకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

రుణ సౌకర్యం కల్పించండి : కమిషనర్

ప్రజాశక్తి - ఎర్రగుంట్ల

ఇంటి నిర్మాణానికి ప్రభుత్వం ఇస్తున్న రూ.1.80లక్షతోపాటు ఎస్‌హెచ్‌జి మహిళకు అదనంగా మరో రూ.35వేలు బ్యాంకుల ద్వారా రుణం ఇప్పించాలని కమిషనర్ జగన్నాథ్ సూచించారు. పట్టణ పరిధిలో జగనన్న లేఔట్‌లో నిర్మిస్తున్న ఇళ్లపై మున్సిపల్ కార్యాలయంలో శుక్రవారం ఆయన మెప్మా ఆర్‌పిలు, సచివాలయ వెల్ఫేర్ సెక్రటరీలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఇళ్ల నిర్మాణాలపై ప్రత్యేకశ్రద్ధ పెట్టాలన్నారు. సమావేశం లో హౌసింగ్ ఎఇ శ్రీనివాసులు, మెప్మా సిఒ వసంత్‌కుమార్ పాల్గొన్నారు.

ఉపకార వేతనం రద్దు అన్యాయం

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు

1వ తరగతి నుండి 8వ తరగతి వరకు చదివే మైనార్టీ విద్యార్థులకు అందించే ప్రిమెట్రిక్ ఉపకార వేతనాలను కేంద్ర ప్రభుత్వం రద్దు చేయడం అన్యాయమని మూవ్‌మెంట్ ఫర్‌పీస్ అండ్ జస్టిస్ (యంపిజె) ఆందోళన వ్యక్తం చేసింది. సంస్థ కార్యాలయంలో శుక్రవారం రాష్ట్ర సహాయ కార్యదర్శి షేక్ సలీం మాట్లాడుతూ ఇప్పటికే మైనార్టీ వర్గ ప్రజలు ఉపాధి లేక ఉన్నారన్నారు. వచ్చే కొద్దిపాటి ఉపకార వేతనంతో చదువులు సాగిస్తున్నారన్నారు. ఇలాంటి చర్యలను ప్రతి ఒక్కరూ ఖండించాలన్నారు. ఇప్పటికే ఉపకార వేతనం కోసం దరఖాస్తు చేసుకొని పాఠశాల ద్వారా ఫార్వర్డ్ చేసిన దరఖాస్తులను రద్దు చేయడం తీవ్ర ఆక్షేపణీయమన్నారు. వీటిని పునరుద్ధరించాలని సలీం కోరారు.

యథేచ్ఛగా పెన్నా నదిలో ఆక్రమణ

ప్రజాశక్తి - చాపాడు

మండలంలోని వెదురూరు, రాజుపాలెం గ్రామ పరిధి పెన్నా నదిలో ఇసుక అక్రమ రవాణా యథేచ్ఛగా జరుగుతోంది. గతంలో ఇసుక దిన్నెలను చదును చేసి పంట పొలాలుగా ఆక్రమించారు. ప్రస్తుతం కొంత మంది ఆక్రమణదారులు పంట పొలాలను ఆధారం చేసుకొని వారికి సమీపంలో ఉన్న ఇసుక దిన్నెలను చదును చేస్తున్నప్పటికీ రెవెన్యూ అధికారులు, మైనింగ్ అధికారులు పట్టించుకోవడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఇసుకను ఇతర ప్రాంతాలకు తరలిస్తే క్రిమినల్ కేసులు బనాయిస్తున్నారని ఆక్రమణదారులు నూతన విధానాన్ని ఎన్నుకున్నారు. పంట పొలాల చుట్టూ పెద్ద గుంతలు తవ్వి మట్టిని ఇసుకతిన్నెలపై వేయడం, ఆ గుంతలను ఇసుకతో నింపి చదును చేసుకుంటూ ఆక్రమించుకోవడం చేస్తున్నారు. గత లాక్‌డౌన్ సమయంలో రాజుపాలెం గ్రామ సమీపంలో 20 ఎకరాలకు పైగా ఇసుక దిన్నెలను భూములుగా మార్చిన సంఘటనలు ఉన్నాయి. పెన్నా నది వెంట వెదురూరు, రాజుపాలెం, తిప్పిరెడ్డిపల్లి, అనంతపురం, కల్లూరు గ్రామాల వరకు వందల ఎకరాలు ఇసుకతిన్నెలు ఆక్రమణకు గురయ్యాయి. రెవిన్యూ, మైనింగ్ అధికారులు ఇప్పటికైనా స్పందించి ఆక్రమణను అడ్డుకోనకపోతే పెన్నానది పూర్తిగా అన్యాక్రాంతం కానుందని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

పెన్నానదిలో ట్రాక్టర్‌తో పంట పొలాలకు సిద్ధం చేస్తున్న ఆక్రమణదారులు

స్టీల్‌ప్లాంట్ ఏర్పాటు చేయకపోతే వైసిపికి సమాధి

ప్రజాశక్తి - వేంపల్లె

రానున్న ఎన్నికల్లోపు జిల్లాలో స్టీల్ ప్లాంట్‌ను పూర్తి చేసి ప్రారభించకపోతే ముఖ్యమంత్రి వేసిన పునాది రాయే వైసిపికి సమాధి రాయి అవుతుందని పిసిసి మీడియా చైర్మన్ ఎన్.తులసిరెడ్డి పేర్కొన్నారు. స్టీల్ ప్లాంట్ ఏర్పాటు చేయాలంటూ సిపిఐ ఆధ్వర్యంలో చేస్తున్న పాదయాత్ర గోడ పత్రాలను అఖిలపక్ష నాయకులతో కలిసి ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తులసిరెడ్డి మాట్లాడుతూ జిల్లాలో స్టీల్ ప్లాంట్‌కు కావాల్సిన భూమి, నీరు విద్యుత్, రవాణా సౌకర్యం పుష్కలంగా ఉన్నాయన్నారు. రాష్ట్ర విభజన సందర్భంగా ఆనాడు కాంగ్రెస్ పార్టీ నేతృతంలోని యుపిఎ ప్రభుత్వం కడప జిల్లాలో స్టీల్ అథారిటీ ఆఫ్ ఇండియా లిమిటెడ్ ఆధ్వర్యంలో ఇంటిగ్రేటెడ్ స్టీల్‌ప్లాంట్ నిర్మించాలని ఆ రోజు చట్టంలో పెట్టిందన్నారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఉంటే స్టీల్‌ప్లాంట్ వచ్చి ఉండేదన్నారు. కేంద్రంలో బిజెపి మోడీ నాయకత్వంలో దీన్ని పూర్తిగా పట్టించుకోకుండా పక్కన పెట్టిందని విమర్శించారు. పాదయాత్రకు టిడిపి సంపూర్ణ మద్దతు ఇస్తున్నట్లు ఆ పార్టీ మండల కన్వీనర్ రామమునిరెడ్డి తెలిపారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఈశ్వరయ్య, జిల్లా కార్యదర్శి గాలి చంద్ర, ఏరియా సెక్రటరీ వెంకట రాములు, మురళి, వ్యవసాయ కార్మిక సంఘం కార్యదర్శి బాషా, టిడిపి ప్రధాన కార్యదర్శి మహమ్మద్, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు సుబ్రహ్మణ్యం, జిల్లా ప్రధాన కార్యదర్శి చెన్న కేశవ, శివ, రామయ్య, వెంకటేశు, బద్రీ, రాఘవయ్య, పాల్గొన్నారు.

జిఒ 163 స్థానికులకు వర్తింపజేయాలి

- 11వ రోజు నిరసనలో కాంట్రాక్ట్ కార్మికుల ఆవేదన

ప్రజాశక్తి - ఎర్రగుంట్ల

జిఒ 163ను స్థానికంగా పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు వర్తింపజేసి ఉద్యోగాలను క్రమబద్ధీకరించాలని జెఎసి నాయకులు డిమాండ్ చేశారు. ఆ మేరకు వారు శుక్రవారం కాలనీ గేట వద్ద నుంచి పంప్‌హౌస్ గేట్ వరకు అర్ధనగ్న ప్రదర్శన నిర్వహించారు. తమ డిమాండ్‌ను నెరవేర్చాలని కాంట్రాక్ట్ కార్మికులు జెఎసి ఆధ్వర్యంలో చేపట్టిన నిరసనలు 11వ రోజుకు చేరుకున్నాయి. ర్యాలీలో కార్మికులు ప్లకార్డులు ధరించి, నినాదాలు చేశారు. తమ ఆందోళనను యాజమాన్యం పట్టించుకోకపోవడంపై వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. వీరికి ఆర్‌టిపిపి ఉద్యోగ సంఘాల నేతలు మద్దతు తెలిపారు. కార్యక్రమంలో ఉద్యోగ సంఘాల నేతలు, కాంట్రాక్టు కార్మికులు, జెఎసి నాయకులు పాల్గొన్నారు. అలాగే 600 ఎండబ్ల్యు వద్ద భూ నిర్వాసితులు చేస్తున్న రీలే నిరాహార దీక్షలు కూడా 11వ రోజుకు చేరాయి. దీక్షా శిబిరంలో రిలే నిరాహార దీక్షలో మురళీ, జగన్, అనిల్ కూర్చున్నారు.

అర్ధనగ్న ప్రదర్శనలో కాంట్రాక్ట్ కార్మికులు, రిలే దీక్ష నిర్వహిస్తున్న భూ నిర్వాసితులు

పింఛను రూ.10 వేలకు పెంచాలని వినతి

డిటికి వినతిపత్రాన్ని ఇస్తున్న సొసైటీ సభ్యులు

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)

విభిన్న ప్రతిభావంతులకు పింఛన్ రూ.10 వేలకు పెంచి ఆదుకోవాలని ఆల్‌ఆఫ్‌యు విభిన్న ప్రతిభావంతుల సేవ సొసైటీ రాష్ట్ర కన్వీనర్ దొడియం అఫ్జల్, గౌరవ అధ్యక్షులు వై చలపతిరావు కోరారు. ఆ మేరకు వారు శుక్రవారం రెవెన్యూ కార్యాలయంలో డిప్యూటీ తహశీల్దార్ మనోహర్‌రెడ్డికి వినతిపత్రన్ని సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్ని సామాజిక వర్గాల్లో వెనకబడిన వర్గం విభిన్న ప్రతిభా వంతులని తెలిపారు. కరోనా కష్టకాలంలో కుటుంబ పోషణ భారమై దుర్భరమైన జీవితాన్ని గడుపుతున్నారన్నారు. ఉపాధి లేక అల్లాడుతున్నారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల వారికి అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తోందన్నారు. కార్యక్రమంలో విభిన్నప్రతిభావంతులు యదార్థుడు, కొండమ్మ, లక్ష్మీదేవి, యూసఫ్, రషీద్, సంజీవ్‌కుమార్, మహేష్‌కుమార్ పాల్గొన్నారు.

ఓటర్లను సమాయత్తం చేయండి : మాజీ ఎమ్మెల్సీ

జమ్మలమడుగు రూరల్ : ఓటర్లను సమాయత్తం చేసేందుకు ప్రతి టిడిపి కార్యకర్త, నాయకుడు సిద్ధంగా ఉండాలని మాజీ ఎమ్మెల్సీ, ప్రస్తుత టిడిపి సీనియర్ నేత దేవగుడి నారాయణరెడ్డి పిలుపునిచ్చారు. స్థానిక పార్టీ కార్యాలయంలో టిడిపి ఇన్‌ఛార్జి చదిపిరాళ్ల భూపేష్‌రెడ్డి అధ్యక్షతన క్లస్టర్లు, యూనిట్ ఇన్ ఛార్జిలకు, బూత్ ఏజెంట్లకు అవగహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సంద ర్భంగా నారాయణరెడ్డి మాట్లాడుతూ వయోజనుడు తమ ఓటు హక్కును నమోదు చేసుకొని 2024లో వినియోగించుకునేలా చూడాలన్నారు. ఓటరు జాబితాలో పేరు ఉండి మరణించి ఉంటే వారి పేర్లు తొలగించేలా చూడాలన్నారు. భూపేష్‌రెడ్డి శిక్షణ శిబిరంలో కొత్త ఓట్లను ఎక్కించడం, మరణించిన ఓట్లను తీసివేయడం, ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం గురించి అవగహన కలిగించారు. సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి జంబాపురం రమణారెడ్డి , వికాస్ హరి, ఐటిడిపి నరసింహ, అరుణ్‌వర్ధన్‌రెడ్డి, నాయ కులు, పాల్గొన్నారు.

మైలవరం : రాష్ట్రానికి పట్టిన వైసిపి కర్మను వదిలించుకునేందుకు ప్రతి ఒక్కరూ సిద్ధంగా ఉండాలని టిడిపి జమ్మలమడుగు నియోజకవర్గ ఇన్‌ఛార్జి భూపేష్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మండల పరిధిలోని నార్జమ్‌పల్లె గ్రామంలో ఇదేం కర్మ మన రాష్ట్రానికి అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. కొండయ్య మల్లికార్జున, సుదర్శన్‌రెడ్డి పరమేశ్వర్ రెడ్డి, మంట శేఖర్, మస్తాన్, నరసింహులు, ఉపేంద్ర, వెంకటేష్ నాయక్‌పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్సీ దేవగుడి నారాయణరెడ్డి

మొక్కలు నాటుతున్న ఐసిఎల్ యాజమాన్యం

ఐసిఎల్ ఆధ్వర్యంలో 'మాస్ ప్లాంటేషన్'

ప్రజాశక్తి - ఎర్రగుంట్ల

మండలంలోని ఐసిఎల్‌లో గనులు, పర్యావరణ, ఖనిజాల సంరక్షణ వారోత్సవాలను కర్మా గార యాజమాన్యం ఆధ్వ ర్యంలో శుక్రవారం ఘనం గా నిర్వహించారు. నిడు జివ్వి సున్నాపురాయి గని వద్ద మాస్ ప్లాంటేషన్‌లో భాగంగా మొక్కలు నాటారు. కార్యక్రమంలో కర్మాగార తనిఖీ అధి కారులు సుదర్శన్ రెడ్డి, ఆంజనేయులు, కర్మాగార హెడ్ సుబ్రహ్మణ్యం, హెచ్‌ఆర్ పథ్విరాజ్, మైన్స్ మేనేజర్, సిబ్బంది పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయికి వివేకానంద విద్యార్థి ఎంపిక

ప్రవీణ్‌కుమార్‌రెడ్డిని అభినందిస్తున్న రామాంజనేయురెడ్డి

ప్రజాశక్తి - వేంపల్లె

స్థానిక స్వామి వివేకానంద పాఠశాల విద్యార్థి ఎం.ప్రవీణ్‌కుమార్‌రెడ్డి రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలకు ఎంపికైనట్లు ఆ పాఠశాల కరస్పాండెంట్ రామాంజనేయురెడ్డి తెలిపారు. కడప పట్టణంలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జరిగిన జిల్లాస్థాయి ఖోఖో పోటీల్లో ప్రవీణ్ కుమార్ రెడ్డి ప్రతిభ చాటినట్లు చెప్పారు. గట్టి పోటీ ఇవ్వడంతో తమ విద్యార్థి రాష్ట్ర స్థాయికి ఎంపిక కావడం సంతోషకరం, గర్వంగా ఉందన్నారు. ఈ సందర్భంగా ప్రవీణ్‌కుమార్‌రెడ్డిని, పిఇటి పద్మజను కరస్పాండెంట్ అభినందించారు.

శ్రీచైతన్య విద్యార్థి కూడా..

కడప పట్ట ణంలో జిల్లాస్థాయిలో జరిగిన అండర్-14 ఖోఖో పోటీల్లో తమ విద్యార్థి యశ్వంత్‌రెడ్డి ప్రతిభ చూపి రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలకు ఎంపికైనట్లు శ్రీచైతన్య పాఠశాల కర స్పాండెంట్ చక్రపాణిరెడ్డి చెప్పారు. ఆ మేరకు శుక్రవారం యశ్వంత్‌రెడ్డిని చక్రపాణిరెడ్డి అభినందించారు.

యశ్వంత్ రెడ్డిని అభినందిస్తున్న చక్రపాణిరెడ్డి

వివాహానికి ఎమ్మెల్యే ఆర్థిక సాయం

ప్రజాశక్తి -ప్రొద్దుటూరు

పేద కుటుంబానికి చెందిన అమ్మాయి వివాహం కోసం ఇచ్చిన మాట మేరకు ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి శుక్రవారం ఆర్థికసాయం అందజేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎనిమిదేళ్ల క్రితం సోములవారిపల్లి పంచాయతీ ఈశ్వరరెడ్డి నగర్ చేనేత కుటుంబానికి చెందిన సాయినాథం సుబ్బరాయుడు ప్రమాదవశాత్తూ మృతి చెందాడు. ఆయన కుటుంబంలో కుమార్తె వివాహానికి రూ.లక్ష ఆర్థికసాయం చేస్తానని అప్పట్లో మాట ఇచ్చినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో సోములవారిపల్లి మాజీ సర్పంచు గోపిరెడ్డి రమణయ్య, తొండలదిన్నె వైసిపి నాయకుడు గుద్దేటి రాజారాంరెడ్డి, కౌన్సిలర్ జిలాన్ పాల్గొన్నారు.

'మా మొరను సిఎం దృష్టికి తీసుకెళ్లండి'

ప్రజాశక్తి - వేంపల్లె

పారా మెడికల్ ఉద్యోగులను రెగ్యులర్ చేసేందుకు మా మొరను సిఎం దృష్టికి తీసుకెళ్లాలని జెఎసి రాష్ట్ర కన్వీనర్ విశ్వనాథరెడ్డి కోరారు. శుక్రవారం ఇడుపులపాయి వ్యవసాయ క్షేత్రంలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన అర్జీలు స్వీకరించే ప్రాంతంలో ప్రభుత్వ ప్రతినిధులకు జెఎసి రాష్ట్ర కన్వీనర్ యర్రపురెడ్డి విశ్వనాథరెడ్డి వినతిపత్రం అందజేశారు. రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖలో 20ఏళ్ల నుంచి పనిచేస్తూ అన్ని అర్హతలు ఉన్న డిఎస్‌సి కాంట్రాక్టు పారామెడికల్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని కోరారు.

గుండెపోటుతో కొలవలి సర్పంచ్ మృతి

ప్రజాశక్తి - ముద్దనూరు

మండలంలోని కొలవలి సర్పంచు వరలక్ష్మి (55) గుండెపోటుతో మృతి చెందారు. ఆమె క్యాన్సర్ వ్యాధికి చికిత్స పొందారు. వ్యాధి తగ్గింది. ఈ నేపథ్యంలో నాలుగు రోజుల క్రితం గుండెల్లో నొప్పి రావడంతో తిరుపతిలోని ఓ ఆస్పత్రిలో చేర్పించారు. ఈ క్రమంలో శుక్రవారం తెల్లవారుజామున గుండెపోటుతో మృతి చెందారు. మృతదేహాన్ని మధుసూదనరెడ్డి, ఉప్పలూరు సర్పంచు గంగయ్య, మాజీ ఉప సర్పంచ్ గోపాలకృష్ణ సందర్శించి నివాళులు అర్పించారు. ఆమె భర్త తులశయ్యకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.

పురుగు నివారణకు చర్యలు

ప్రజాశక్తి - ముద్దనూరు

శనగ, మినుము, పత్తి పంటల్లో పురుగుల నివారణకు తగిన చర్యలు తీసు కోవాలని ఎఒ వెంకట కృష్ణారెడ్డి రైతులకు సూచించారు. మండలంలోని రాజుల గురు వాయపల్లె, తిమ్మాపురం, నల్లబల్లె గ్రామాల్లో సాగు చేసిన శనగ, మినుము, పత్తి పంటలను శుక్రవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఎఒ మాట్లాడుతూ శనగ , మినుము, పత్తి పంటల్లో ఉన్న తెగుళ్ల నివారణకు ఆయన పలు సూచనలు చేశారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

ప్రజాశక్తి- పోరుమామిళ్ల

మండలంలోని నర్సింగపల్లె సమీపంలో శుక్రవారం చోటుచేసుకున్న రోడ్డు ప్రమాదంలో కాశినాయన మండలం వడ్డమాను గ్రామానికి చెందిన పేరయ్య (21) మృతి చెందాడు. పోరుమామిళ్ల నుండి జోకుపల్లికి వెళుతున్న ట్రాక్టర్ ఢీకొనడంతో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. ఈ సంఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL SENIOR CIVIL JUDGE, KADAPA

I.A.No: 99/2022
I.A.NO: 849/2012
O.S.NO: 109/2012

Kolavali Narasimhulu, S/o. K.Chinna Pullaiah, Hindu, aged about 42 years, Teacher, Residing at DNO: 4-3-1,Anjaneya Nagar, Badvel town and Mandal,YSR kadapa District.

...Petitioner/ 3rd party

Vs

1.Shaik Akbar S/o. Pakeer Sab, Muslim, aged about 54 years, Residing at Lakkireddipalli village, C.K. Dinne Mandal, YSR Kadapa District.

...Respondent No: 1/ Plaintif.

2.Syed Karimunnisa Begum W/o. P. Khaleel Basha,Muslim, aged about 51 years, Housewife, Residing at DNo: 7/46, Bestha street,Badvel Town & Municipality,YSR kadapa District.

...Respondent No: 2/ Defendant

NOTIE

Please take this notice that the above IA NO: 99/2022 filed by thepetitioner/3rd party praying the Hon'ble court for raise attachment order dated: 03-04-2012 passed in I.A. No: 849/2012 against No: 1&2 of you the case stands posted on 09-12-2022 for appearance of No: 2of you before the Hon'ble court at 10.30 AM either by yourself or through your advocate failing which the matter will be decided in yourabsence.

A.RAJA REDDY
Advocate for the Plaintiff

వైసిపి పాలనతో ప్రజలు విసిగిపోయారు : టిడిపి

ప్రజాశక్తి -కడప అర్బన్

వైసిపి పాలనతో ప్రజలు విసిగిపోయారని టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి హరి ప్రసాద్, కడప నియోజకవర్గ ఇన్‌ఛార్జి అమీర్ బాబు, నగర అధ్యక్షులు సానపురెడ్డి శివకొండ రెడ్డి అన్నారు. శుక్రవారం 12వ డివిజన్‌లో ము త్తరాసుపల్లి దళితవాడ నుంచి డివిజన్ ఇన్‌ఛార్జి సానుపు రెడ్డి రవిశంకర్ రెడ్డి అధ్యక్షతన ఇదేం కర్మ రాష్ట్రానికి అనే కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ జగన్ రెడ్డి పాలన దారుణంగా ఉందని ప్రజలు శాపనార్థాలు పెడుతున్నారని పేర్కొన్నారు. జగన్మోహన్ రెడ్డి అవినీతి రాక్షస పరిపాలన కు చరణ గీతం పాడే రోజులు దగ్గరపడ్డాయని చెప్పారు. కార్యక్రమంలో డివిజన్ ఇన్‌ఛార్జి నాటి రామాంజనేయులు, కిరణ్ కుమార్ యాదవ్, మేకల వెంకటేష్ యాదవ్, ఆమూరి బాలదాసు, కొండా సుబ్బయ్య, రాఘవ రాయల్, క్రిస్టియన్ సెల్ జిల్లా అధ్యక్షులు ప్రేమ కుమార్, రాష్ట్ర మైనార్టీ సెల్ కార్యదర్శి సీకే సీకే దిన్నె దూదేకుల నజీర్, నగర ప్రధాన కార్యదర్శి జలతోటి జయకుమార్, ఎస్సీ సెల్ రాష్ట్ర నిర్వాహ కార్యదర్శి కొమ్మలపాటి సుబ్బరాయుడు పాల్గొన్నారు. **వల్లూరు :** మండల కేంద్రంలోని గోటూరులో 'రాష్ట్రానికి ఇదేం కర్మ రా బాబు' అనే కార్యక్రమం పై శుక్రవారం గ్రామ ప్రజలకు అవగాహన కలిగించారు. ఈ సందర్భంగా పుత్తా నరసింహారెడ్డి మాట్లాడుతూ ప్రతి గ్రామంలోని వైసిపి నాయకులు అరాచకాలకు పాల్పడుతూ మట్టి మాఫియా చెల్లరేగిపోతున్నారు. కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు లేబాక నాగేశ్వర్‌రెడ్డి, తాడిగొట్ల రాఘవరెడ్డి , చల్ల వెంకటసుబ్బారెడ్డి , వై. రామచంద్ర రెడ్డి , ఓబులేసు , టిడిపి కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

ప్రభుత్వ వ్యతిరేకతను గుర్తించేందుకే..

చాపాడు: వైసిపి ప్రభుత్వ వ్యతిరేకతను ప్రజల్లో గుర్తించేందుకు ఇదేం ఖర్మ.. మనరాష్ట్రానికి అనే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు టిడిపి మండల శాఖ అధ్యక్షుడు అన్నవరం సుధాకర్ రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని కేతవరం గ్రామంలో శుక్రవారం కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసిపి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలపై భారాలను మోపుతుందన్నారు. నిరుద్యోగం, ప్రజా సమస్యలు పెరిగాయన్నారు. కార్యక్రమంలో టిడిపి జిల్లా అధికార ప్రతినిధి మునిశేఖర్‌రెడ్డి, మాజీ మండల శాఖ అధ్యక్షులు వైవి సుబ్బారెడ్డి, టిడిపి మండల నాయకులు రవిశంకర్ రెడ్డి, క్లస్టర్ ఇన్‌ఛార్జి శేఖర్‌రెడ్డి, సుదర్శన్, నారపురెడ్డి, రామాంజనేయులు, తొట్టి అబ్దుల్ కరీం, ఎన్ఆర్ఐ, వీరారెడ్డి, వెంకట రమణారెడ్డి, లక్ష్మీ నారాయణరెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

జగన్ పాలనలో రాష్ట్ర భవిష్యత్ అంధకారమే..

ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్) : ఒక్క ఛాన్స్ అంటూ అధికారంలోకి వచ్చిన వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో రాష్ట్ర భవిష్యత్ అంధ కారమైందని కడప టిడిపి జిల్లా అధ్యక్షుడు లింగారెడ్డి పేర్కొన్నారు. రాష్ట్రానికి పూర్వవైభవం తీసుకొచ్చే బాధ్యత రాష్ట్ర ప్రజలదే అన్నారు. ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి పోరాటంలో చంద్రబాబుతో భాగ స్వాములై నూతన అధ్యాయానికి శ్రీకారం చుట్టాలని ఆయన కోరారు. పట్టణంలో 'ఇదేం ఖర్మ.. ప్రొద్దుటూరుకు' కార్యక్రమాన్ని శుక్రవారం ఆయన ప్రారంభించారు. టిడిపి నాయకులతోపాటు స్థానిక 13 వార్డులో ఆయన పర్యటించారు. అక్కడి ప్రజలతో వైసిపి ప్రభుత్వ వైఫల్యాలపై మాట్లాడారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి ముక్తియార్, పట్టణాధ్యక్షుడు సుధాకర్‌రెడ్డి, తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి నల్లబోతుల నాగరాజు, టిఎన్‌టియుసి జిల్లా అధ్యక్షుడు కుతుబుద్దీన్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రానున్న ఎన్నికల్లో చంద్రబాబుకే పట్టం కట్టాలి

ఖాజీపేట : జగన్ ప్రభుత్వంలో సామాన్య ప్రజల బతుకు భారంగా మారిందని, నిత్యావసర సరుకుల ధరలను పెంచి ప్రజలపై ఎనలేని భారాన్ని ప్రభుత్వం మోపుతోందని టిడిపి మండల కన్వీనర్ తిప్పిరెడ్డి లక్ష్మిరెడ్డి, కడప మార్కెట్ యార్డ్ మాజీ డైరెక్టర్ సందుల నాగశివారెడ్డి తెలిపారు. శుక్రవారం మండల పరిధిలోని పుల్లూరు పంచాయతీ కొత్త పుల్లూరు, సర్వర్‌ఖాన్‌పేట గ్రామాల్లో ఇదేం ఖర్మ.. మన రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకే పట్టం కట్టాలని పిలుపునిచ్చారు. చంద్రబాబుతోనే రాష్ట్రం, ప్రజల అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు కమలాపురం ఫరూక్ అహ్మ ద్, జెండాల మహ బూబ్ బాషా, కమ లాపురం గౌస్ మెద్దిన్, పత్తూరు గ్రామ ఉప సర్పంచు ముత్తూరు రమణ, సారె రామనాయుడు, త్రిపురవరం హరినాథ్‌రెడ్డి, మామిళ్ల కృష్ణారెడ్డి, దాసరి శ్రీనివాసులు, గోవింద్ సుబ్బయ్య, తుట్టె రాము యాదవ్, చెములపల్లి మాజీ సర్పంచు రెడ్యం వెంకట్రామిరెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

ప్రొద్దుటూరులో ప్రజలకు అభివాదం చేస్తున్న లింగారెడ్డి

SRINIVASA INSTITUTE OF TECHNOLOGY AND SCIENCE
(Approved by AICTE, New Delhi & Affiliated to JNTUA, Anantapur)
UKKAYAPALLI VILLAGE, CHENNAI-HYDERABAD BYPASS ROAD,KADAPA- 516002 (A.P.)
Website:www.sitskadapa.ac.in E-Mail: srts99@gmail.com

I B.Tech. Category-B & Spot Admissions 2022-23

Eligible candidates for admission into I year B.Tech courses who have not taken admission in any college can attend Category-B & Spot Admissions at 10:00 am on 05.12.2022 with all original certificates for Civil, ECE, CSE and AI&ML branches and necessary fee for Category-B & Spot Admissions. Admissions will be made as per the guidelines of APSCHE.

For further details contact:9299992810, 8074000640

PRINCIPAL

అంగన్వాడీలకు టిఎ, డిఎ చెల్లించాలి : సిఐటియు

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

అంగన్వాడీ కేంద్రాలకు పెండింగ్‌లో ఉన్న కూరగాయల బిల్లులు, టిఎ, డిఎ బిల్లులు వెంటనే చెల్లించాలని సిఐటియు జిల్లా కార్యదర్శులు చిట్వేలి రవికుమార్, సిహెచ్.చంద్రశేఖర్ డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక ఎన్జీవో కార్యాలయంలో వారు విలేకరులతో మాట్లాడుతూ రాజంపేట ఐసిడిఎస్ ప్రాజెక్టులోని రాజంపేట, పెనగలూరు, నందలూరు, మండలాల్లోని అంగన్వాడీ కేంద్రాలకు కూరగాయల బిల్లులు గత నాలుగు నెలల నుంచి చెల్లించలేదని పేర్కొన్నారు. పిల్లలకు, గర్భిణులకు, తక్కువ వేతనంతో పనిచేసే అంగన్వాడీలు వేలాది రూపాయలు హెచ్చించి, కూరగాయలు కొనుగోలు చేసి వడ్డించాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఏడవ తేదీ లోపల బిల్లులు చెల్లించకపోతే అదే రోజున ఐసిడిఎస్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహిస్తామని హెచ్చరించారు. టిఎ, డిఎలు 2017 నుండి ఐదు సంవత్సరాలపాటు ఇవ్వకపోతే ఎలా సమావేశాలకు రావాలని ప్రశ్నించారు. ఇంటి అద్దెలు, గ్యాస్ బిల్లులు తక్షణం చెల్లించాలని డిమాండ్ చేశారు. కమిషన్ కోసమే, ట్రెజరీలో బిల్లులు పెండింగ్ పెడుతున్నారని ఆరోపించారు. సమస్యలు పరిష్కరించని ఎడల ఉద్యమం తప్పదని హెచ్చరించారు.

అభివృద్ధి కోసం ఎన్ని నిధులైనా

కేటాయిస్తా

పర్యాటక కేంద్రంగా 'చిత్రావతి'
లింగాలను పచ్చగా చూడాలన్నదే వైఎస్ఆర్ ఆకాంక్ష
బోటింగ్, లేక్‌వ్యూ రెస్టారెంట్, పార్కు ప్రారంభంలో సిఎం జగన్

ప్రజాశక్తి-పులివెందుల టౌన్/ కడప

అభివృద్ధి కోసం ఏ ప్రాంతానికైనా ఎన్ని నిధులైనా మంజూరు చేస్తానని ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. రెండు రోజుల జిల్లా పర్యటనలో భాగంగా శుక్రవారం లింగాల మండలం పార్నపల్లె పరిధిలోని చిత్రావతి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌కు చేరుకుని అక్కడ పర్యాటక శాఖ ద్వారా అభివృద్ధి చేసిన పలు నిర్మాణాలకు ప్రారంభోత్సవం చేశారు. రూ.4.1 కోట్ల పాడా నిధులతో అధునాతనంగా నిర్మించిన వైఎస్ఆర్ లేక్‌వ్యూ రెస్టారెంట్, పార్కుతో పాటు రూ.1.5 కోట్ల పాడా నిధులతో ఏర్పాటు చేసిన 4 సీట్ల స్పీడ్ బోట్, 18 సీట్ల ఫ్లోటింగ్ జెట్టీ పర్యాటక బోటింగ్ సిస్టమ్‌కు సంబంధించిన శిలాఫలకాలను ముఖ్యమంత్రి ఆవిష్కరించారు. లేక్‌వ్యూ పార్కులో ఏర్పాటు చేసిన దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్.రాజశేఖర్‌రెడ్డి విగ్రహాన్ని ముఖ్యమంత్రి ఆవిష్కరించారు. అనంతరం వైఎస్ఆర్ లేక్‌వ్యూ రెస్టారెంట్‌లో పర్యాటకుల కోసం అధునాతనంగా నిర్మించిన అతిథి గృహాలను ప్రారంభించిన సిఎం అక్కడే కొద్దిసేపు సేపు లేక్‌వ్యూ పాయింట్‌లోనుండి రిజర్వాయర్‌లో జలకలను, చుట్టూ ఆహ్లాదకరమైన పచ్చటి కొండల అందాలను తిలకిస్తూ.. అక్కడి పిల్ల గాలులను ఆస్వాదిస్తూ కొద్దిసేపు సేద తీరారు. పర్యాటక శాఖ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన పాంటున్ బోటులో కూర్చుని రిజర్వాయర్ జలాల్లో ముఖ్యమంత్రి కొద్దిసేపు షికారు చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ ప్రసిద్ధ పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు ఈ ప్రాంతం ఎంతో అనువైనదని తెలిపారు. ఇక్కడ అన్ని రకాల వనరులు సమృద్ధిగా ఉన్నాయని సంతోషం వ్యక్తం చేశారు. జాతీయ స్థాయిలో పర్యాటకులను ఆకర్షించేలా పర్యాటక శాఖ ద్వారా సిబిఆర్. ప్రాంతాన్ని మరింత అభివృద్ధి చేస్తామన్నారు. అనంతరం లింగాల మండల వైసిపి నాయకులతో నిర్వహించిన సమావేశంలో సిఎం మాట్లాడుతూ మండలం కరువు మండలంగా ఉండేదని, ఈ మండలాన్ని పచ్చగా చూడాలని దివంగత నేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఆకాంక్ష అన్నారు. ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలనే ఉద్దేశంతో పూర్తి సామర్థ్యాన్ని నీటిని నిల్వ చేస్తున్నామన్నారు. ఈ ప్రాంతాన్ని పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దామన్నారు. ఎక్కడైనా గ్రామాలలో సమస్యలు ఉంటే తమ దృష్టికి తేవాలని కోరారు. గ్రామాల వారీగా నాయకులు వ్యక్తిగత, గ్రామ సమస్యలను ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. స్పందిస్తూ కడప పార్లమెంటు అవినాష్ రెడ్డిని వాటన్నిటిని పరిశీలించి పంపాలని సూచించారు. శనివారం ఉదయం పులివెందులలో తన వ్యక్తిగత కార్యదర్శి రవిశంకర్ యాదవ్ కుమార్తె వివాహ కార్యక్రమంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పాల్గొననున్నారు. రాత్రికి ఇడుపులపాయలో సిఎం బస చేశారు. కార్యక్రమంలో జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి ఆదిమూలపు సురేష్, ఉప ముఖ్యమంత్రి అంజాద్ బాషా, కడప పార్లమెంట్ సభ్యులు అవినాష్‌రెడ్డి, ఎమ్మెల్యేలు కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి, పెద్దారెడ్డి, కలెక్టర్ వి.విజయ రామరాజు, ఎస్పీ అన్బురాజన్, సిఎం సెక్రటరీ ధనుంజయ రెడ్డి, సిఎం ఒఎస్‌డి కృష్ణమోహన్ రెడ్డి, టూరిజం ఎమ్‌డి కన్నబాబు, పాడా ఒఎస్‌డి అనిల్ కుమార్‌రెడ్డి పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న సిఎం జగన్

సిబిఆర్ వద్ద బోటింగ్ సిస్టమ్‌కు సంబంధించిన శిలాఫలకాలను ఆవిష్కరిస్తున్న సిఎం జగన్

ముఖ్యమంత్రికి నాయకుల స్వాగతం

జిల్లాలో రెండు రోజుల పర్యటనలో భాగంగా కడప విమానాశ్రయం చేరుకున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధుల ఘన స్వాగతం పలికారు. ఎమ్మెల్సీ డిసి గోవిందరెడ్డి, జడ్పీ చైర్మన్ అమర్నాథ్‌రెడ్డి, కడప మేయర్ సురేష్ బాబు, రాయచోటి ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి, మైదుకూరు ఎమ్మెల్యే రఘురామిరెడ్డి, ప్రొద్దుటూరు ఎమ్మెల్యే రాచమల్లు శివ ప్రసాద్ రెడ్డి, బద్వేలు ఎమ్మెల్యే దాసరి సుధ, రైల్వే కోడూరు ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు, శాసన మండలి ప్రభుత్వ విప్ వెన్నపూస గోపాల్ రెడ్డి, ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు ఇరగంరెడ్డి తిరుపాల్‌రెడ్డి, ముఖ్యమంత్రికి స్వాగతం పలికిన వారిలో ఉన్నారు.

'ఫ్యామిలీ డాక్టర్' అమలు పక్కాగా ఉండాలి

ప్రజాశక్తి - రాయచోటి

వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జెసి, అధికారులు

ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ పక్కాగా అమలు చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కె.ఎస్. జవహర్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం వెలగపూడిలోని సచివాలయం నుంచి జగనన్న కాలనీల్లో ఇళ్ల నిర్మాణాల పురోగతి, ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ అమలు, స్పందన, తదితర అంశాలపై జిల్లాల కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లతో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదరి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జిల్లా కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాలు నుంచి జాయింట్ కలెక్టర్ తమీమ్ అన్సారియా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ గ్రామ సందర్శనలో భాగంగా వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ కింద శాస్త్ర చికిత్స జరిగిన వారిని, దీర్ఘకాలిక వ్యాధులు, ఇతర జబ్బులతో మంచానికే పరిమితమైన వ్యక్తులను ఫ్యామిలీ డాక్టర్ కలుసుకొని పరామర్శించి, ఇళ్ల వద్దకు వెళ్లి వారి ఆరోగ్యంపై వాకాబు చేయాలని, అవసరమైన వైద్య సేవలు, మందులు అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఫ్యామిలీ కాన్సెప్ట్ డాక్టర్‌ను రోజూ పర్యవేక్షణ చేయాలని అధికారులను ఆదేశించారు. రక్తహీనతతో బాధపడుతున్న పిల్లలు, గర్భిణులు, బాలింతలను గుర్తించి, పౌష్టికాహారం, మందులు అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజల నుంచి వచ్చిన గ్రీవెన్స్ సంబంధించి బియాండ్ ఎస్ ఎల్ఎలోకి పోకుండా నాణ్యతతో గడువులోగా అర్జీలను పరిష్కరించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న నవరత్నాల పథకాలన్నీ అర్హులైన వారందరికీ పారదర్శకంగా అందేలా చూడాలన్నారు. నవరత్నాలు పేదలందరికీ ఇళ్ల పథకంలో భాగంగా జగనన్న కాలనీలలో ఇళ్ల నిర్మాణాల పనులను ముమ్మరం చేయాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో హౌసింగ్ పీడీ శివయ్య, సిపిఒ కృష్ణానాయక్, విఎస్‌డబ్ల్యుఎస్ ఎఒ మనోహర్‌రాజు, డిఎంహెచ్ఒ కొండయ్య, పంచాయతీ రాజ్ ఎస్ఇ సురేష్ కుమార్, భూముల సర్వే విభాగం సహాయ సంచాలకులు జయరాజ్, డిఇఒ రాఘవరెడ్డి పాల్గొన్నారు.

భూహక్కు పత్రాల పంపిణీకి చర్యలు : జెసి

ప్రజాశక్తి - రాయచోటి

జగనన్న భూహక్కు పత్రాలు పంపిణీ చేసేందుకు అన్ని చర్యలు చేపట్టాలని జాయింట్ కలెక్టర్ తమీమ్ అన్సారీయ ఆర్డీవోలు, తహశీల్దార్లకు సూచించారు. శుక్రవారం కలెక్టరేట్లోని మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జగనన్న భూహక్కు పత్రాల పంపిణీ, ఓటరు జాబితాకు సంబంధించిన పలు అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అన్నమయ్య జిల్లాలో రీసర్వే పూర్తయిన 36 గ్రామాలకు సంబంధించి భూహక్కు పత్రాలు వచ్చాయని, భూహక్కు పత్రాలు పంపిణీ చేసేందుకు ఆర్డీవోలు, తహశీల్దార్లు ఆయా నియోజకవర్గాల ఎమ్మెల్యేలతో సంప్రదించి త్వరితగతిన భూహక్కు పత్రాలు పంపిణీ చేసేందుకు తగు చర్యలు చేపట్టాలన్నారు. ఇందుకు సంబంధించి అధికారులు ఆయా నియోజకవర్గాలలో తగు ఏర్పాట్లు చేయాలన్నారు. జిల్లాలో రీ సర్వే మొదలైనప్పటి నుంచి ఫైనల్ ఆర్ఒఆర్ వరకు అన్ని రికార్డులను బైండింగ్ చేయించి ఆర్డీవో, తహశీల్దార్ కార్యాలయాలలో ఒక కాపీ తప్పక ఉండేటట్లు చూడాలన్నారు. రీ సర్వేకు సంబంధించిన రికార్డులన్నీ పక్కాగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. నూతన ఓటరు జాబితా ప్రకారం ఓటర్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరికీ తప్పనిసరిగా ఆధార్ అనుసంధానం చేయాల్సి ఉంటుందన్నారు. ఓటరు గుర్తింపు కార్డులకు ఆధార్ అనుసంధాన కార్యక్రమాన్ని సంబంధిత అధికారులు వేగవంతం చేసి నిర్దేశించిన గడువు లోపల పూర్తి చేయాలన్నారు. 18 సంవత్సరాలు పూర్తయిన వారందరికీ ఓటు హక్కు కల్పించే విధంగా జిల్లాలోని అన్ని కళాశాలలో ప్రత్యేక క్యాంపులు నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో ఎన్నికల విభాగపు తహశీల్దార్ శ్రావణి, డిప్యూటీ తహశీల్దార్ క్రాంతి కుమార్ పాల్గొన్నారు.

బాధితులకు చెక్కులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే చింతల

పేదల ఆరోగ్యమే లక్ష్యం : ఎమ్మెల్యే చింతల

ప్రజాశక్తి-వాల్మీకిపురం

పేదల ఆరోగ్యం కోసం ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్‌రెడ్డి శ్రమిస్తున్నారని పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక పంచాయతీ కార్యాలయంలో బాధితులకు సిఎం సహాయ నిధి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలందరికీ ఆరోగ్యశ్రీ పథకం ద్వారా కార్పొరేట్ వైద్యం అందిస్తున్నామని, శస్త్ర చికిత్సలు చేయించుకున్న వారికి ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు తెలిపారు. ఆరోగ్యశ్రీ ద్వారా చికిత్సలు అందని వారికి సిఎం సహాయ నిధి నుంచి నగదు అందిస్తున్నామన్నారు. అనంతరం నలుగురు బాధితులకు రూ.4.05 లక్షల చెక్కులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు చింతల ఆనంద రెడ్డి, చింతల శివానందరెడ్డి, కేశవ రెడ్డి, నీళ్లభాస్కర్, కిషోర్, చలమయ్య గౌడ్, చంద్రశేఖర్ ఆచారి పాల్గొన్నారు.

ప్రజా సమస్యలు వెంటనే పరిష్కరించాలి

ప్రజాశక్తి-రామాపురం

స్పందన కార్యక్రమంలో వచ్చిన ఫిర్యాదులకు అధికారులు వెంటనే స్పందించి పరిష్కరించాలని తహశీల్దార్ సత్యానందం అన్నారు. శుక్రవారం మండలంలోని బండపల్లి పంచాయతీలోని పుత్తుకూరుపల్లి గ్రామం సర్వేనెంబర్ 75/2 సంబంధించిన భూమి గ్రామ కంఠంలో ఉండగా కొందరు గ్రామస్తులు సదిపిరాళ్ల రాంబాబురెడ్డి ఆన్‌లైన్‌లో నమోదు చేసుకున్నారని ఈ విషయమై విచారిస్తున్నామని చెప్పారు. నివేదికను ఆర్‌డిఒకు పంపుతామని తెలిపారు.

జిల్లా టూరిజం కమిటీ సభ్యులుగా ప్రసాద్

ప్రజాశక్తి - రాయచోటి

జిల్లా టూరిజం కమిటీ సభ్యులుగా రాయచోటి మున్సిపాలిటీ పరిధిలోని పాత రాయిచోటికి చెందిన వైసిపి నాయకులు కొత్తిమీర ప్రసాద్‌ను నియమిస్తూ టూరిజం కమిటీ చైర్మన్, కలెక్టర్ పిఎస్ గిరీష శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. కమిటీలో జిల్లా కలెక్టర్, టూరిజం అధికారులు, డిపిఆర్ఓ, ఆర్టీసీ, ఫారెస్ట్, దేవాదాయ శాఖ అధికారులతో పాటు రాయచోటి పట్టణానికి చెందిన కొత్తిమీర ప్రసాద్, మనోజ్ కుమార్ రెడ్డి, రైల్వే కోడూరుకు చెందిన సుధాకర్ రాజు,పీలేరు చెందిన షాకీర్ లను కమిటీలో సభ్యులుగా చేర్చారు. ఈ సందర్భంగా కొత్తిమీర ప్రసాద్ మాట్లాడుతూ రాబోవు రోజుల్లో అన్నమయ్య జిల్లాలో టూరిజం శాఖను మరింత అభివృద్ధి చేసేందుకు ఏర్పాటు చేసిన కమిటీలో తనకు సభ్యత్వం కల్పించిన కలెక్టర్ ,రాజంపేట పార్లమెంట్ సభ్యులు పెద్దిరెడ్డి మిధున్ రెడ్డి,రాయచోటి ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి,జిల్లా పరిషత్ చైర్మన్ ఆకేపాటి అమర్‌నాధరెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో జిల్లా బిసి నాయకులు సిబ్యాల విజయభాస్కర్, వైసిపి నాయకులు సుగవసి శమ్,శివశంకర్ పలువురు పాల్గొన్నారు.

'ఆకేపాటి'కి మాతృ వియోగం

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

జిల్లా పరిషత్ చైర్మన్ ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డి మాతృమూర్తి ఆకేపాటి అనసూయమ్మ హైదరాబాదులో శుక్రవారం మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఆమె అంత్యక్రియలు శనివారం ఆకేపాడు ఎస్టేట్ వద్ద మధ్యాహ్నం రెండు గంటలకు నిర్వహిస్తున్నామన్నారు. అనసూయమ్మ మృతి చెందిన వార్త తెలియగానే ఆకేపాడు గ్రామ పంచాయతీలో విషాద ఛాయలు నెలకున్నాయి.

రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులు

సైన్స్ కాంగ్రెస్ పోటీలకు విద్యార్థులు

ప్రజాశక్తి - రాయచోటి టౌన్

జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్ రాష్ట్రస్థాయి పోటీలకు సంబేపల్లి హైస్కూల్ విద్యర్థులు వర్షిని, వైష్ణవి ఎంపికైనట్లు ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు మడితాటి నరసింహారెడ్డి తెలిపారు. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థినులను శుక్రవారం పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డైట్‌లో నిర్వహించిన జిల్లాస్థాయి జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్ ప్రాజెక్టుల ప్రదర్శనలో తమ పాఠశాల విద్యార్థినిలు పాల్గొని మంచి ప్రతిభ కనపరిచారన్నారు. ఈ ప్రాజెక్టుల ప్రదర్శనలో జిల్లా వ్యాప్తంగా 65 మంది ప్రాజెక్టులు ప్రదర్శించగా ఏడు ప్రాజెక్టులు రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యా యన్నారు. అందులో సంబేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు మానవుల ఆరోగ్యాన్ని, పర్యావరణాన్ని పరిరక్షించడానికి 'క్రాప్స్ అండ్ పొల్యూషన్ గార్డ్' అనే ప్రాజెక్టుపై నివేదికను సమర్పించారన్నారు. వీరికి గైడ్ టీచరుగా జీవశాస్త్ర ఉపాధ్యాయుడు మార్ల ఓబుల్ రెడ్డి వ్యవహరించారన్నారు. కార్యక్రమంలో పాఠశాల సైన్స్ ఉపాధ్యాయులు ఉమాదేవి, రామయ్య, నబి రసూల్, సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు శంకరయ్య పాల్గొన్నారు.

వేడుకగా ఫుడ్ ఫెస్టివల్ డే

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

పట్టణ కేంద్రంలోని ఆర్ఎస్ రోడ్డులో ఉన్నటువంటి శ్రీ చైతన్య పాఠశాలలో శుక్రవారం ప్రిన్సిపల్ ఆకేపాటి సుధాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో వేడుకగా ఫుడ్ ఫెస్టివల్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక్కొక్క రాష్ట్రంలో ఆహార సంప్రదాయాలను, వాటి యొక్క ప్రత్యేకతలను విద్యార్థులకు వివరించారు. విద్యార్థులు తీసుకువచ్చిన వివిధ రకాల వంటల ప్రదర్శన ఆకట్టుకుంది. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ అనూష, డీన్ వెంకటసుబ్బయ్య, ప్రైమరీ ఇన్‌ఛార్జ్ కస్తూరి, శ్రీదేవి ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

ఆర్‌టిసి బస్సులో ప్రయాణం సురక్షితం : డిఎం

ప్రజాశక్తి-పీలేరు

మాట్లాడుతున్న డిపో మేనేజర్ కుమార్

ఆర్‌టిసి బస్సులో ప్రయాణం సురక్షితం, సుఖమయమని పీలేరు డిపో మేనేజర్ బండ్ల కుమార్ తెలిపారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ సుండుపల్లి, సోమల, కలకడ మార్గాల్లో ఆర్టీసీ ప్రయాణికులను ఆకట్టుకోవడం కోసం డిసెంబరు 4 నుంచి గిఫ్ట్ స్కీమ్ కార్యక్రమాన్ని ప్రారంబిస్తున్నామని పేర్కొన్నారు. ప్రతి నెలా 25వ తేదీ లక్కీ డ్రా ద్వారా ప్రయాణికులకు గిఫ్ట్ అందజేస్తామని తెలిపారు. పీలేరు-టి.సుండుపల్లి, సోమల-కలకడ మార్గాల్లో నడిచే ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణం చేసే వారు తమ టికెట్ట వెనుక పేరు, ఫోన్ నెంబరు రాసి, బస్సులో ఏర్పాటు చేసిన బాక్స్‌లో వేయాలని సూచించారు.

ముస్లిం ఐక్యవేదిక పోస్టర్ ఆవిష్కరణ

మదనపల్లె అర్బన్ : ఈ నెల 4వ తేది జరగనున్న ముస్లిం ఐక్యవేదిక రాష్ట్ర సమావేశానికి సంబంధించిన పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం మదనపల్లి దేశం పార్టీ మైనార్టీ నాయకులు మస్తాన్ చేతుల ఆవిష్కరించారు. కార్యక్రమంలో ముస్లిం ఐక్యవేదిక జనరల్ సెక్రెటరీ హాజీ అబ్దుల్ కలాం, అధికార ప్రతినిధి ఖలీల్ సయ్యద్, ఉపాధ్యక్షులు షేక్ బాజీ, జాయింట్ సెక్రెటరీ సయ్యద్ నూర్, జిల్లా సలహాదారులు ఫయాజ్, రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్ నజీర్ పాల్గొన్నారు.


ప్రజలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి

పారదర్శకంగా జగన్ పాలన : గడికోట

ప్రజాశక్తి-రామాపురం

ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి పాలన ఆదర్శంగా, పారదర్శకంగా సాగుతోందని ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని సుద్దమల్ల గ్రామం మంగళపల్లె, దళితవాడ, చింతల వాండపల్లె, బయారెడ్డిగారి పల్లె, తూపల్లె, ఎగువ దళితవాడ, దేవలంపల్లెలలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. శ్రీకాంత్‌రెడ్డి ప్రతి ఇంటికీ వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న పథకాలును వివరించారు. సమస్యలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఎం జగన్ ప్రవేశపెట్టిన నవరత్న పథకాలతో సకల జనుల సంక్షేమం జరుగుతోందన్నారు. అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆంధ్రప్రదేశ్ కేరాఫ్ అడ్రస్‌గా మారిందన్నారు. ఇతర రాష్ట్రాలు మన రాష్ట్రం వైపు చూస్తున్నాయన్నారు. స్వగ్రామమైన సుద్దమల్లలో గడప గడపనా శ్రీకాంత్ రెడ్డికి జనం నీరాజనాలు పలికారు. కార్యక్రమంలో మాజీ ఎంపిపి జనార్ధన రెడ్డి, జడ్‌పిటిసి మాసన వెంకట రమణ, మార్కెట్ కమిటీ చైర్మన్ కర్ణపు విశ్వనాధరెడ్డి, సర్పంచుల సంఘ మండల అధ్యక్షుడు నాగభూషన్‌రెడ్డి, సర్పంచ్ లక్ష్మిదేవి, వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్ ఆంజనేయులు, వైస్‌ఎంపిపి రవిశంకర్‌రెడ్డి, బాబు, మాజీ సర్పంచ్ గోపాల్ రెడ్డి, మహేశ్వరరెడ్డి, యోగాంజులురెడ్డి, ఆంజనేయులు రెడ్డి, గడికోట చెన్నారెడ్డి, ప్రశాంత్ రెడ్డి, చింతల జనార్దన్ రెడ్డి, వేణుగోపాల్‌రెడ్డి, ప్రసాద్‌రెడ్డి, నాగబసిరెడ్డి, రాజారెడ్డి, శేఖర్‌రెడ్డి, ఉప సర్పంచ్ కిరణ్ కుమార్‌రెడ్డి, స్టోన్ క్రషర్ గడికోట చంద్రశేఖర్ రెడ్డి, సింగల్ విండో అధ్యక్షుడు పెద్దిరెడ్డి, హస్తకళల డైరెక్టర్ హుసేనయ్య, సర్పంచ్ వెంకటరెడ్డి, మాజీ సర్పంచ్ రాజారెడ్డి పాల్గొన్నారు.

కాలుష్య నియంత్రణపై అవగాహన అవసరం

వాల్మీకిపురం: కాలుష్యంపై అవగాహన కలిగి ఉండాలని జనవిజ్ఞాన వేదిక అధ్యక్షులు ప్రభుచరణ్ అన్నారు. శుక్రవారం స్థానిక జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో కరపత్రాలు పంపిణీ చేసి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1984లో జరిగిన భోపాల్ గ్యాస్ దుర్ఘటనలో ప్రాణాలు కోల్పోయిన వేలాది మంది స్థానిక ప్రజల జ్ఞాపకార్థం జాతీయ కాలుష్య నియంత్రణ దినోత్సవాన్ని జరుపుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో జెవివి సభ్యులు నరసింహులు, సుధాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

కరపత్రాలు పంపిణీ చేస్తున్న జెవివి అధ్యక్షులు ప్రభుచరణ్

ఎస్‌జిఎఫ్ అండర్-19 క్రికెట్ జట్టుకు ఎంపికైన క్రీడాకారులు

ఎస్‌జిఎఫ్ క్రికెట్ జిల్లా జట్టు ఎంపిక

ప్రజాశక్తి-వాల్మీకిపురం

వాల్మీకిపురం జివిఎస్‌సిఎస్ క్రికెట్ క్రీడా మైదానంలో ఉమ్మడి చిత్తూరు జిల్లా స్కూల్‌గేమ్స్ ఫెడరేషన్ అండర్-19 క్రికెట్ బాలుర జట్టు ఎంపికలు శుక్రవారం నిర్వహించారు. జిల్లా నుంచి 60 మంది క్రీడాకారులు పాల్గొనగా, 16 మంది క్రీడాకారులను ఎంపికచేశారు. అనురాగ్‌కుందన్, చరణ్‌జిత్, భరత్‌రెడ్డి, సోహెల్ అహ్మద్, గణేష్, రోషన్ కుమార్, హర్షవర్ధన్ రెడ్డి, సిరాజ్‌బాషా, అబిషేక్, మన్‌దీప్, రెడ్డిజ్యోతికిరణ్, సుబ్రమణ్యం, మునిరాజు, గణేష్, తన్వీర్, బాలాజి, స్టాండ్ బాయ్స్‌గా దీరజ్, తిలక్‌సాయి, సాధిక్, జాక్సన్ జాకబ్‌లు ఎంపికయ్యారు. వీరు త్వరలో కృష్ణా జిల్లాలో జరగనున్న స్టేట్ మీట్‌లో పాల్గొంటాయని కోచ్ సునీల్ కుమార్ తెలిపారు. క్రీడాకారులకు ఐదు రోజుల పాటు ఉచితంగా శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎస్‌జిఎఫ్ సెక్రటరీ జయరామయ్య పాల్గొన్నారు.

విద్యార్థులు వ్యక్తిత్వ వికాసం పెంచుకోవాలి

మదనపల్లె అర్బన్: విద్యార్థి దశలోనే డిగ్రీ విద్యార్థులు వ్యక్తిత్వ వికాసం పెంచుకోవాలని ఎస్వీ యూనివర్శిటీ సైకాలజీ ప్రొఫెసర్ శ్యామ్మోహన్ డేవిడ్ రాజు పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక జ్ఞానాంబిక డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు వ్యక్తిత్వ వికాసంపై అవగాహన 'సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డేవిడ్ రాజు మాట్లాడుతూ విద్యార్థులు విజ్ఞానంతో పాటు నైపుణ్యం పెంచుకోవాలన్నారు. వైఖరి, నడవడిక, భావ వ్యక్తీకరణలో సక్రమైన విధానాన్ని అలవరచుకోవాలన్నారు. మారుతున్న సమా జంలో సాంకేతికను అందిపుచ్చుకుని ఉజ్వల భవిష్యతు బాటలు వేసుకోవాలన్నారు. గ్రంథాలయాలను ఉపయోగించే విద్యార్థులు అన్ని రంగాల్లో ఎదిగేందుకు ఆస్కారం వుందన్నారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ గురుప్రసాద్, వైస్ ప్రిన్సిపల్ రాఘవేంద్ర, సంపత్, హెడ్ కానిస్టేబుల్ రామ్మూర్తి పాల్గొన్నారు.

బిసిల ద్రోహి చంద్రబాబు

ప్రజాశక్తి-పీలేరు

బిసిల ద్రోహి చంద్రబాబు అని జిల్లా బిసి సంఘం అధ్యక్షులు మల్లికార్జున తెలిపారు. శుక్రవారం పీలేరులో నియోజకవర్గం బిసి సంఘం అధ్యక్షులు వినోద్ ఆధ్వర్యంలో మండల కార్యవర్గం ఎన్నిక నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్లమెంటులో బిసిలకు 50 శాతం రిజర్వేషన్ సాధన దిశగా బీసీలందరూ ఐక్యమత్యంగా పోరాటం చేయాల్సిన అవసరం ఉందన్నారు. గత ప్రభుత్వాలలో బీసీలకు తీరని అన్యాయం జరిగిందని చెప్పారు. మండల బీసీ సంఘం అధ్యక్ష, ఉపాధ్యక్షులుగా పీలేరుకు చెందిన మంచూరు ప్రదీప్ కుమార్, తకిల గిరిధర్, వాయల్పాడుకు చెందిన ముబారక్, కెవి పల్లెకు చెందిన పసుపులేటి చంద్ర, బత్తల రామ్మోహన్, గుర్రంకొండకు చెందిన కాసల రహమతుల్లా, మల్లికార్జున. కలకడ వాసి జయకుమార్ ఉన్నారు. జిల్లా అధ్యక్షులు మల్లికార్జున, పీలేరు నియోజకవర్గ అధ్యక్షులు వినోద్ ఎంపికైన వారికి నియామక పత్రాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

మండలి వైస్ చైర్‌పర్సన్‌తో వక్ఫ్‌బోర్డ్ చైర్మన్ భేటీ

మదనపల్లె అర్బన్: జిల్లా వక్ఫ్ బోర్డు జిల్లా చైర్మన్ కరీముల్లా శుక్రవారం శాసనమండలి వైస్ చైర్‌పర్సన్ జకియా ఖానంను రాయచోటిలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి, రాష్ట్ర మైనార్టీ కమిషన్ చైర్మన్ ఇక్బాల్ అహ్మద్‌ఖాన్‌లను కలిశారు. సందర్భంగా కరీముల్లా మాట్లాడుతూ జిల్లాలోని ఎంపీ, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల సహకారంతో వక్ఫ్ బోర్డు అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. ఇందుకు అందరి ఆశీస్సులు తీసుకో వడం జరుగుతోందని తెలిపారు.


నియామక పత్రాలు అందుకుంటున్న నేతలు

సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిపి నూర్జహాన్

అభివృద్ధికి సహకరించండి

ప్రజాశక్తి-కలికిరి

మండల అభివృద్ధికి నాయకులు ప్రభుత్వ అధికారుల సహకరించాలని ఎంపిపి నూర్జహాన్ సూచించారు. శుక్రవారం స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో ఎంపిపి ఆధ్వర్యంలో మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండల అభివృద్ధికి సర్పంచులు, ఎంపిటిసిలు, ప్రభుత్వ అధికారులు, నాయకులు కలిసి రావాలని పిలుపునిచ్చారు. మండల సమీక్ష సమావేశానికి పలువురు అధికారులు డుమ్మా కొట్టడంపై ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఇంకొకసారి జరిగే సమీక్ష సమావేశానికి అధికారులందరూ విధిగా హాజరు అవ్వాలని లేకపోతే వారిపై తగిన చర్యలు తీసుకోవాలని ఎంపిడిఒ గంగయ్యకి సూచించారు. ఈ సమావేశంలో పదే పదే సభకు అంతరాయం కలిగిస్తున్న కలికిరి మేజర్ పంచాయతీ సర్పంచ్ రెడ్డివారి ప్రతాప్ కుమార్‌రెడ్డికి పంచాయతీ అభివృద్ధికి సహకరించాలే తప్ప ఇలా అడ్డుపడకూడదని హితవు పలికారు. ఏవైనా సమస్యలు ఉంటే కలిసి చర్చించుకొని అభివృద్ధికి కలిసి రావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎంపి డిఒ గంగయ్య, జెడ్‌పిటిసి పద్మజా లోకేశ్వర్ రెడ్డి, ప్రత్యేక ఆహ్వానితుడు సతీష్ రెడ్డి, రత్నశేఖర్ రెడ్డి, మేజర్ పంచాయతీ సర్పంచ్ ప్రతాప్ కుమార్ రెడ్డి, ఎంపిటిసిలు, సర్పంచులు, నాయకులు ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

ట్రాన్స్ ఫార్మర్ అమర్చుతున్న సిబ్బంది

జగనన్న కాలనీలో శరవేగంగా మౌలిక వసతులు

ప్రజాశక్తి - బి.కొత్తకోట

జగనన్న కాలనీలో శరవేగంగా మౌలిక వసతులు కల్పిస్తున్నట్లు బడికాయలపల్లి సర్పంచ్ ఆదెప్ప గౌడ్ పేర్కొన్నారు. శుక్రవారం కాలనీలో విద్యుత్ సౌకర్యం కోసం ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటును పర్యవేక్షించారు. ఈసందర్భంగా సర్పంచ్ ఆదెప్పగౌడ్ మాట్లాడుతూ ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ఆదేశాల సహకారంతో శరవేగంగా జగనన్న కాలనీ పనులు జరుగుతున్నాయని అన్నారు. మొదటి గృహప్రవేశాల్లో భాగంగా కేటాయించిన లేవుట్లలో పనులను వేగవంతం చేశామన్నారు. మొదటి విడత జగనన్న కాలనీ గృహ ప్రవేశాల కోసం అన్ని పనులు దాదాపు పూర్తిచేసిన తెలిపారు. నవరత్నాలు-పేదలందరికీ ఇళ్ల పథకంలో భాగంగా మండలంలోని అర్హులైన ప్రతి ఒక్కరికి జగనన్న కాలనీల్లో ఇళ్లు నిర్మించుకునే అవకాశం ఎమ్మెల్యే కల్పించారని అన్నారు. విద్యుత్ శాఖ ఏఈ గిరిధర్ మాట్లాడుతూ ఎమ్మెల్యే ఆదేశాల మేరకు ఇళ్లను త్వరగా నిర్మించుకున్న లబ్ధిదారులకు విద్యుత్ అందించాలనే సదుద్దేశంతో విద్యుత్ స్తంభాలు నాటించడం, ట్రాన్స్ ఫార్మర్ అమర్చినట్లు తెలిపారు.

పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

ప్రజాశక్తి-నందలూరు

తెలుగుదేశం పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలని రాజంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ అధ్యక్షులు ఎద్దుల విజయసాగర్ పేర్కొన్నారు. గురువారం విజయవాడలోని మంగళగిరి ఉండవల్లిలో జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా లోకేష్ పలు సూచనలు చేసినట్లు సాగర్ తెలిపారు. రాబోయే ఎన్నికల్లో పార్టీ గెలుపు దిశగా పయనించాలని, అందుకు ప్రతి గ్రామంలోని ప్రతి కార్యకర్త సంసిద్ధం కావాలని ఆదేశించారని అన్నారు. జనవరి 28వ తేది నుంచి ప్రారంభించే పాదయాత్రలో రాష్ట్రంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొని జయప్రదం చేయాలని సూచించినట్లు తెలిపారు. 2024ఎన్నికల్లో చంద్రబాబు నాయుడు ముఖ్య మంత్రిగా చూడాలని మనందరి ఆకాంక్ష అన్నారు. కార్యకర్తలందరూ క్షేత్రస్థాయిలో కష్టపడి పార్టీకి పనిచేయాలని పిలుపునిచ్చారని తెలిపారు.

నారా లోకేష్‌ను కలిసిన ఎద్దుల విజయసాగర్

10 నుంచి సంక్రాంతి సంబరాలు

నందలూరు: మండలంలోని సిటిజన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 10, 11, 12, తేదీల్లో సంక్రాంతి సంబరాలు నిర్వహించాలని అసోసియేషన్ అధ్యక్షులు పోతురాజు మస్తాన్‌య్య, ప్రధాన కార్యదర్శి ఆర్యూల విశ్వనాథ్‌లు శుక్రవారం రైల్వే ప్రాంగణంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ సిటిజన్ అసోసియేషన్ 1994 సంత్సరం లో ప్రారంభించడం జరిగిందని అప్పటి నుంచి ప్రతి ఏడాది సాంస్కృతిక కార్యక్రమాలను చేశామన్నారు. ఈసంవత్సరానికి 27వ వార్షికోత్సవాల సందర్భంగా మండలంలో భారీ ఎత్తున సంక్రాంతి పర్వదినం పురస్కరించుకొని ఎన్‌టిఆర్-వైఎస్‌ఆర్ రాష్ట్రస్థాయి డాన్స్‌బేబీ డాన్స్ కార్యక్రమము నాటకం స్థాయి కబడ్డీ పోటీలు, దంపతులకు ఉట్టి కొట్టే కార్యక్రమము, చిన్న పిల్లలకు సాంప్రదాయ దుస్తుల ప్రదర్శన, మండల స్థాయిలో మహిళలకు ముగ్గుల పోటీలకార్యక్రమలుంటుందని అన్నారు. కార్యక్రమాలను జనవరి 10,11,12 తేదీల్లో నిర్వహించనున్నట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు బి.రాజశేఖర్ రెడ్డి, కార్యదర్శి పి మహేష్, ఆర్గనైజేషన్ సెక్రటరీ పల్లె గ్రీష్మంత్ రెడ్డి, సాయిసందీప్, ప్రోగ్రాం ఇంఛార్జులు చపలె మధు, విజయుడు, సభ్యులు, హరిబాబు, పోతులరాము, హిమగిరి, చెన్నరాయుడు పాల్గొన్నారు.

ఇంజినీరింగ్ అసిస్టెంట్లకు అదనపు బాధ్యతలు

ప్రజాశక్తి - బి.కొత్తకోట

గ్రామ, వార్డు సచివాలయాల్లో పనిచేస్తున్న ఇంజినీరింగ్ అసిస్టెంట్లకు రాష్ట్ర ప్రభుత్వం అదనపు బాధ్యతలను అప్పగించింది. 2023లో జరుగనున్న ఉపాధ్యాయ,పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఓట్ల పరిశీలనకుగాను విధులు నిర్వహించాలని ఆదేశాలు జారీచేసింది. ఇందులో భాగంగా పట్టణంలోని సచివాలయ ఇంజినీరింగ్ అసిస్టెంట్లు స్థానిక ఆదిత్య డిగ్రీ కళాశాల నందు శుక్రవారం ఎమ్మెల్సీ ఓట్ల పరిశీలన శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అప్పగించిన అదనపు విధులను భారంగా పరిగణించకుండా, తమకు అప్పగించిన బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించడానికి కృషి చేస్తామని అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల ఓట్ల నమోదు ప్రక్రియకు రాష్ట్ర ప్రభుత్వం మరోసారి అవకాశం కల్పించిందని ఇంకా ఎవరైనా పట్టభద్రులు,ఉపాధ్యాయులు ఓటరుగా నమోదు చేసుకోకుంటే డిసెంబర్ 9లోపు నమోదు చేసుకోవచ్చునని తెలిపారు.

విభిన్న ప్రతిభావంతులను ఆదుకోవాలి

ప్రజాశక్తి - రాయచోటి టౌన్

విభిన్న ప్రతిభావంతులను ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని విభిన్న ప్రతిభావంతుల హక్కుల సాధన సమితి జిల్లా అధ్యక్షులు గన్నామంతి బాలాజీ కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ప్రభుత్వం రూ. 5 వేల పెన్షన్ ఇవ్వాలని, చదువుకున్న వారికి ప్రభుత్వ ఉద్యోగాలు, చదువు లేని వారికి బ్యాంకుల నుంచి సబ్సిడీ రుణాలు ఇప్పించి జీవనోపాధి చూపించాలని డిమాండ్ చేశారు. తమకూ జగనన్న కాలనీల్లో ఇళ్లను మంజూరు చేయాలని కోరారు.తమ సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించి న్యాయం చేయాలని కోరారు. విభిన్న ప్రతిభావంతులకు ద్విచక్రవాహనాలను కూడా ఇవ్వాలన్నారు. సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు గగ్గులూరి మస్తాన్ వలి పలువురు విభిన్న ప్రతిభావంతులు పాల్గొన్నారు.

అరాచక పాలనను అంతం చేద్దాం

'ఇదేం ఖర్మ' కార్యక్రమంలో టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నల్లారి

ప్రజాశక్తి-పీలేరు

రాష్ట్రంలో అరాచక పాలనను అంతం చేయడానికే తెలుగుదేశం పార్టీ "ఇదేం ఖర్మ రాష్ట్రానికి" పేరుతో కొత్త కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టిందని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, పీలేరు నియోజకవర్గ బాధ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి తెలిపారు. వైసిపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా రాష్ట్రంలో జగన్‌మోహన్‌రెడ్డి పాలనను అంతమొందించడానికి శుక్రవారం పీలేరు పట్టణం లోని కామటంవారి పల్లిలో టిడిపి ప్రతిష్టాత్మకంగా ఇంటింటికీ కరపత్రాలతో కొత్త కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. టిడిపి నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంఘాలు, ప్రజా ప్రతినిధులు, క్లస్టర్, యూనిట్ సభ్యులతో పట్టణంలో ఇంటింటా కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో మూడున్నర సంవత్సరాలుగా వైసిపి ప్రభుత్వంలో రాజధాని లేని రాష్ట్రంగా, రాష్ట్ర భవిష్యత్తు అంధకారంలో ఉందని విమర్శించారు. నిత్యావసర వస్తువుల ధరలు అదుపులో లేక, రైతులు పండించే పంటకు గిట్టుబాటు ధరలులేక, రాష్ట్రానికి పెట్టు బడులులేక, కొత్త పరిశ్రమలు రాక, ఉన్న పరిశ్రమలు కూడా మూతపడే పరిస్థితికి దారితీస్తోందని ఆరోపించారు. కార్యక్రమంలో రాజంపేట పార్లమెంట్ నియోజకవర్గం కన్వీనర్ కోటపల్లి బాబు రెడ్డి, మాజీ జెడ్పిటిసి డాక్టర్ మల్లెల రెడ్డి బాష, మండల పార్టీ కన్వీనర్ వారణాసి శ్రీకాంత్ రెడ్డి, మాజీ అధ్యక్షులు అమర్నాథ్ రెడ్డి, మాజీ ఎంపిటిసి సహదేవ, తదితరులు పాల్గొన్నారు. **కలికిరి** : వైసిపి పాలనలో రాష్ట్రం అధోగతి పాలయిందని టిడిపి మండల అధ్యక్షుడు నిజాముద్దీన్ విమర్శించారు. మండలంలో రాష్ట్రానికి ఇదేమి కర్మ అనే కార్యక్రమం కలికిరి పట్టణంలో ప్రారంభించారు. వైసిపి పాలన లోని వైఫల్యాలను కరపత్రాలు ద్వారా ప్రజలకు అందజేసారు. కార్యక్రమంలో మాజీ జడ్పిటిసిలు మాలతి, రహమతుల్లా, ఎస్‌సిసెల్ నియోజకవర్గ అధ్యక్షుడు అగస్తీశ్వర్, టిడిపి మండల ఉపాధ్యక్షుడు రెడ్డప్పరెడ్డి, మాజీ ఎంపిటిసి మోహన్, మధు రెడ్డి, ఎస్‌సి సెల్ మండల అధ్యక్షుడు వర్మ పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. **నిమ్మనపల్లి:** తెలుగుదేశం పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు మండలంలోని బండ్లపై గ్రామంలో నిర్వహించిన " ఇదేం కర్మ మన రాష్ట్రానికి" కార్యక్రమంలో పాల్గొన్నారు. టిడిపిలో వర్గ విభేదాలు లేకుండా ప్రతి ఒక్కరు ప్రజల సమస్యలపై పోరాడి, పార్టీ విజయానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు పుర్రా వెంకటరమణ, నాయకులు మునిరత్న, శ్రీనివాసులు, ఎర్రప్పగారి పల్లి లక్ష్మన్న, విజయ్, లక్ష్మన్న పాల్గొ న్నారు. **రాయచోటి** : వైసిపి పాలనతో రాష్ట్రం భ్రష్టు బట్టి పోవడమేగాక అధోగతి పాలైందని నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి, మాజీ ఎంఎల్ఎ రమేష్ కుమార్ రెడ్డి అన్నారు. రాయచోటి పట్టణంలోని 7వ వార్డు కొత్తపల్లిలో టిడిపి ఆధ్వర్యంలో ప్రజా వ్యతిరేక వైసిపి పాలనకు నిరసగా 'రాష్ట్రానికి ఇదేమి కర్మ' అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించారు. ప్రజావ్యతిరేక ప్రభుత్వానికి త్వరలో ప్రజలు చరమగీతం పాడతారని అన్నారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి గాజుల ఖాదర్‌బాషా, సంబేపల్లి మండల టిడిపి అధ్యక్షులు చిన్నరెడ్డయ్య యాదవ్, చిన్నమండెం మండల అధ్యక్షులు, కొట్టే చలపతి, ఎస్.కె హుస్సేన్, రామక్రిష్ణగౌడ్ సత్యారెడ్డి, మాధవరం రమణారెడ్డి, కృష్ణారెడ్డి, జావిద్, సర్పంచ్ జిలాన్‌బాష, జాబీర్, మహమ్మద్ జాఫర్ , గన్ మెన్ రాజు, బడుగు వాసుదేవుడు, తుమ్మల గంగయ్య , ఇలియాజ్, జిగిరియా, హాయ్యుమ్, మహబూబ్ భాష, సాబ్జాన్, కార్యకర్తలు పాల్గొన్నారు.

పీలేరులో ఇదేం ఖర్మ రాష్ట్రానికి కార్యక్రమంలో పాల్గొన్న టిడిపి నాయకులు

అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలి : ఎంపిపి

సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిపి శ్రీదేవి రవికుమార్

ప్రజాశక్తి -కలకడ

అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండి కార్యాలయాలకు వచ్చేందుకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం సమయాపాలన పాటించాలని ఎంపిపి శ్రీదేవి రవికుమార్ సూచించారు. శుక్రవారం మండల కేంద్రమైన కలకడ ఎంపిడిఒ కార్యాలయంలో ఎంపిపి శ్రీదేవి రవికుమార్ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు .ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి వై.యస్.జగన్‌మోహన్‌రెడ్డి చేపడుతున్న ప్రజా సంక్షేమ ఫలాలను పథకాలను ప్రజలకు చేరువ అయ్యే దిశలో ఉంచి ప్రజా సంక్షేమానికి పాటుపడుతూ మండ లాన్ని అభివృద్ధి దిశలో పయనింపచేయాలని తెలిపారు. వివిధ శాఖల అధికారులు చదివి వినిపించిన మండల అభివృద్ధిపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఎంపిటిసిలు కొంతమేర ఆలస్యంగా రావడంతో సర్వసభ సమావేశం గంటపాటు ఆలస్యంగా మొదలుపెట్టారు. అనంతరం వ్యవసాయ అధికారి అమృత్ కుమార్ మాట్లాడుతూ రైతులకు రబీ సీజన్లో వేరుశనగ విత్తనాలను సబ్సిడీ కింద పంపిణీ చేయడం జరిగిందని, ఈ రబీ సీజన్లో రైతులు వేరుశనగ విత్తనాల కోసం ఆసక్తి చూపారని, వచ్చే ఏడాది ఎక్కువ స్థాయిలో పంపిణీ చేస్తామన్నారు. రైతులకు ఇబ్బంది కలిగించకుండా చూడాల్సిన బాధ్యత మీపై ఉందని మార్కెటింగ్ యాడ్ కమిటీ చైర్మన్ బరకం రవికుమార్ రెడ్డి వ్యవసాయ అధికారికి సూచించారు. మండలంలో 32 డీలర్ షాపులు ఉన్నాయని వీటిలో 11,816 కార్డులు ఉన్నాయని ప్రభుత్వ ఆదేశాల మేరకు నాణ్యమైన బియ్యాన్ని సరఫరా చేస్తున్నట్లు తహశీల్దారు రాము తెలిపారు. ఎస్‌సి, ఎస్‌టిలకు స్మశాన వాటిక లేకపోవడంతో ఆరు స్మశానవాటికలను స్థలం మంజూరు చేసినట్లు తెలిపారు. అదేవిధంగా ట్రాన్స్‌కో నాగరాజు మాట్లాడుతూ మండలంలో రైతులకు సంబంధించిన 14,322 సర్వీస్ లు ఉన్నాయని వీటిని రైతులు వినియోగించుకుంటున్నారని తెలియజేశారు. మండలంలో ఏ పంచాయతీలోనైనా నీటి సమస్య ఉన్నట్లయితే తమ దృష్టికి తేవాలని వెంటనే పరిష్కరించి నీటి సౌకర్యం కల్పిస్తామని ఆర్‌డబ్ల్యూఎస్ ఎఈ ఇరగన్న తెలిపారు. పాఠశాలకు నాడు-నేడు కింద రెండో విడత భవనాలు నిర్మించడం జరుగుతుందని ఎంఈఓ మునీంద్ర నాయక్ తెలిపారు. కార్యక్రమంలో సింగల్ విండో కమిటీ చైర్మన్ కమలాకర్ రెడ్డి , ఎంపిటిసిలు కృష్ణారెడ్డి, ముబారక్ భాషా, ఈశ్వర్ నాయుడు, సర్పంచ్ రాజగోపాల్‌రెడ్డి, సర్పంచులు, ఎంపిటిసిలు, కో-ఆప్షన్ సభ్యులు ,ఎంపిడిఒలు, సి.హెచ్‌నారాయణ, కార్యదర్శులు, వైద్యాధికారులు పాల్గొన్నారు.

మాజీ సిఎం కిరణ్ కుమార్‌రెడ్డికి ఘన స్వాగతం

ప్రజాశక్తి -కలికిరి

మాజీ ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డిని ప్రభుత్వ అతిథి గృహంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. శుక్రవారం సాయంత్రం హైదరాబాదు నుండి బెంగళూరు మీదుగా కలికిరి గెస్ట్ హౌస్ చేరుకున్నారు. అభిమానులు కర్ణాటక సరిహద్దు వద్దకు వెళ్లి పూలమాలలు వేసి స్వాగతం పలికారు. అక్కడినుండి ఆయన వెంబడి మదనపల్లి, వాయల్పాడు మీదుగా కలికిరికి చేరుకున్నారు. అనంతరం కొద్దిసేపటికి పీలేరు లోని వివాహ కార్యక్రమానికి హాజరై తిరిగి రాత్రి 9 గంటలకు అతిథి గృహానికి చేరుకున్నారు. రాత్రి 11 గంటల వరకు అక్కడికి వచ్చిన నాయకులు అభిమానులతో మాట్లాడారు. కార్యక్రమంలో ఎన్‌జి రంగా అగ్రికల్చర్ యూనివర్సిటీ మాజీ పాలక మండలి సభ్యులు రెడ్డప్పరెడ్డి, పిఎకృష్ణప్ప, వేణుగోపాల్,వర్ధన్ చౌదరి పాల్గొన్నారు.

కులం పేరుతో దూషించిన వారిపై కేసు నమోదు

ప్రజాశక్తి-కలకడ

కులం పేరుతో దూషించిన వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తిప్పేస్వామి తెలిపారు. మండలంలోని కోట గుడిబండ పంచాయితీ తెట్టు గ్రామానికి చెందిన స్థల వివాదంతో రెడ్డి శేఖర్ నాయుడు అతని కుటుంబ సభ్యులు, బలపరెడ్డిశివారెడ్డి, అతని కొడుకు బలపరెడ్డి శ్రీనివాసులురెడ్డిలు ఒక వర్గముగా ఏర్పడి శివారెడ్డి ఇంటి పక్కన కాపురం ఉండే ఎరుకల కులమునకు చెందిన కిల్లారెడ్డమ్మ ,ఆమె భర్త కిల్లా చలపతి పై దాడి చేసి కులంపేరుతో దూషించినట్లు కిల్లా రెడ్డమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. ఎస్‌సి, ఎస్‌టి అత్యాచార నిరోధక చట్టంకింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వెల్లడించారు.

విద్యార్థులు వినూత్నంగా ఆలోచించాలి

ప్రజాశక్తి-కురబలకోట

జీవితాలను మార్చే వినూత్న ఆలోచనలను అభివృద్ధి చేయడానికి నిరంతరం విద్యార్థులు కృషి చేయాలని మిట్స్ కళాశాల వైస్ ప్రిన్సిపల్ కమల్‌భాషా విద్యార్థులకు పిలుపునిచ్చారు. శుక్రవారం మదనపల్లె ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ సైన్స్, మదనపల్లెలో మిట్స్ ఇంటర్నల్ హ్యాక్‌థన్‌ను నిర్వహించారు. కళాశాలలోని ఇన్నోవేషన్‌సెల్ వారు విద్యార్థులలో నూతన ఆలోచనలను వెలికి తీయడానికి ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఆయన అన్నారు. విద్యార్థులు తదుపరి దశలో ఉన్నారని మీరు అనుకుంటే వ్యాపారం, ఉత్పత్తి, సేవకు అంతరాయం కలిగించడం, మీ ఆలోచన వినూత్నమైనదా కాదా అని తెలుసుకోవడానికి ఈ ప్రశ్నలను మీరే అధిగమించవచ్చని అన్నారు. వినూత్నమైన ఆలోచనకు దాని వాస్తవికత ప్రధాన అవసరమని తెలిపారు కార్యక్రమం లో ఇన్నోవేషన్ సెల్ కో ఆర్డినేటర్ జగదీశన్, ప్రోగ్రాం కో-ఆర్డినేటర్స్ రంజిత్ కృష్ణ, ప్రకాష్ పాల్గొన్నారు.

పెరటి తోటలు ఆరోగ్యానికి మేలు

ప్రజాశక్తి-సుండుపల్లి

పెరటి తోటలు ఆరోగ్యానికి ఎంతో మేలని డిజిటల్ అసిస్టెంట్ వెంకటయ్య పేర్కొన్నారు. మండలంలోని మడితాడు క్లస్టర్ పొలిమేరపల్లి, పెద్దపల్లిలో డ్వాక్రా సభ్యులతో ఇంటి వద్ద పెరటి తోట పెంపకం గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సభ్యురాలూ తమ ఇంటి పరిసరాలలో, పెరటి తోటలు పెంచుకొని, రసాయనిక, పురుగు మందులు వాడకుండా, ప్రకృతి వ్యవసాయ, పద్ధతిలో, కాషాయాలు తయారు చేసుకోవాలన్నారు. ఇలా చేయడం వల్ల మన పిల్లలకు మంచి ఆరోగ్యాన్ని ఇచ్చిన వారమవుతామని తెలిపారు. కార్యక్రమంలో సిఆర్‌పి సుమలత, ఐబిఐఆర్‌పి ఎం. శోభారాణి, డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.

టిబి రోగులకు పోషకాహారం పంపిణీ

ప్రజాశక్తి - రాయచోటి టౌన్

లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి టౌన్ ఆధ్వర్యంలో టీబీ యూనిట్ రోగులకు శుక్రవారం పోషకాహారం అందించినట్లు అధ్యక్షుడు లయన్ షేక్ మహమ్మద్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లైన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి టౌన్ ఆధ్వర్యంలో షణ్ముఖ రెడీమేడ్ అధినేత లయన్ కిషోర్ కుమార్ రెడ్డి రెండవ కుమారుడు సాయి నవనీత్ జన్మదిన సందర్భంగా టీబీ యూనిట్ రోగులకు పోషక ఆహారం అందించామని చెప్పారు. ప్రతి ఒక్కరూ ఫ్రిజ్‌లో పెట్టిన ఆహారాన్ని తినడం పూర్తిగా మానుకోవాలని అన్నారు. టీబీ ఉన్నవాళ్లు పోషకాహారం ఎంతో ఉపయోగపడుతుందని దీన్ని సరైన సమయంలో తీసుకోవడం వల్ల కోలుకునే అవకాశాలు ఉంటాయని తెలిపారు. టీబీ అంటువ్యాధి కాదని జాగ్రత్తలు తీసుకుంటే సరిపోతుందని చెప్పారు. కార్యక్రమంలో వ్యవస్థాపక అధ్యక్షుడు లయన్ పిఎస్ హరినాథ్ రెడ్డి, టీబీ యూనిట్ సూపర్వైజర్ మల్లికార్జున, కోశాధికారి లయన్ రత్నమాచారి,లయన్ చాంద్ బాషా, లయన్ రామ్మోహన్ రెడ్డి, ల్యాబ్ సూపర్వైజర్ గంగన్న, నగేష్, షణ్ముఖ రెడీమేడ్ సిబ్బంది పాల్గొన్నారు.

స్థానిక ప్రభుత్వాసుపత్రిలో టీబీ రోగులకు హెల్పింగ్ హ్యాండ్స్ యూత్ క్లబ్ వ్యవస్థాపకులు వెంకటరమణ శుక్రవారం పౌష్టికాహారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీబీ రోగిని దత్తత తీసుకుని ఆరు నెలలకు సరిపడ ఆహారం అందజేస్తామని తెలిపారు. పాత రాయచోటికి చెందిన రోగికి ధైర్యం చెప్పారు. హెల్పింగ్ హాండ్స్ యూత్ క్లబ్ సేవలను విస్తరింపజేస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో హెల్పింగ్ హాండ్స్ గౌరవసలహాదారులు శశిధర్, శ్రీనివాసులు, రాయచోటి టిబి యూనిట్ ల్యాబ్ సూపర్‌వైజర్ గంగన్న పాల్గొన్నారు.

నాడు-నేడుతో మహర్దశ : మాజీ ఎమ్మెల్యే

ప్రజాశక్తి-రామాపురం

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నాడు నేడు కార్యక్రమంతో విద్య వ్యవస్థకష్ట్ర మహర్దశ వచ్చిందని మాజీ శాసనసభ్యుడు గడికోట మోహన్ రెడ్డి అన్నారు మండలంలోని నీలకంఠరావుపేట అంగన్వాడీ కేంద్రాలకు ఏర్పాటుకు శుక్రవారం భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన నాడు - నేడుతో విద్యావ్యవస్థలో నూతన వరవడి ఏర్పడిందన్నారు. అంగన్వాడీ కేంద్రాలు ఏర్పాటు చేయడం వల్ల టీచర్లకు, పిల్లలకు ఎలాంటి ఇబ్బందులు ఉండవని చెప్పారు. శాసనసభ్యులు గడికోట శ్రీకాంత్ రెడ్డి నాడు నేడు ద్వారా శ్వాశత అంగన్వాడీ కేంద్రాల నిర్మాణానికి నిధులు మంజూరు చేయడం సంతోషకరమన్నారు. కార్యక్రమంలో అంగన్వాడీ సిబ్బంది, వైసిపి నాయకులు, మాజీ ఎంపిపి గడికోట ప్రభాకర్‌రెడ్డి, మార్కెట్ యార్డు చైర్మన్ కర్ణపు విశ్వనాధరెడ్డి, జడ్‌పిటిసి మానస వెంకటరమణ, సర్పంచ్ వెంకట్రామిరెడ్డి, విశ్రాంత విఆర్ఒ సుబ్బారెడ్డి, అయూబ్ ఖాన్, రామ సుబ్బారెడ్డి, జనార్ధన్ రెడ్డి ఇంతియాజ్, మదన్ మోహన్ రెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

డిగ్రీ అధ్యాపకుల సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి - రాయచోటి

రాష్ట్రంలోని డిగ్రీ అధ్యాపకుల సమస్యలను పరిష్కరించి వారి సంక్షేమం కోసం కృషి చేయాలని ఉపాధ్యాయ సంఘాల సమన్వయ వేదిక రాష్ట్ర గౌరవాధ్యక్షులు ఒంటేరు శ్రీనివాసులరెడ్డి పేర్కొన్నారు. రాయచోటిలోని మహిళా డిగ్రీ కళాశాలను శుక్రవారం ఆయన సందర్శించి అధ్యాపకుల సమస్యలను తెలుసుకుని వాటిని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిగ్రీ అధ్యాపకులకు ఉద్యోగోన్నతి కల్పించాలని, వారిని అసిస్టెంట్ ప్రొఫెసర్లు, అసోసియేట్ ప్రొఫెసర్లుగా కేడర్ రీడిసిగ్నేజేషన్ చేయాలని కోరారు. కళాశాలల్లో సిఎఎస్‌ను క్రమం తప్పకుండా ప్రతి ఏడాది కొనసాగించాలన్నారు. అధ్యాపకులకు సమైక్యాంధ్ర సెలవులు మంజూరు చేయాలని, కాంట్రాక్టు అధ్యాపకుల విరమణ వయసు 62 సంవత్సరాలకు పెంచాలని కోరారు. రాష్ట్రంలో కాంట్రాక్టు వ్యవస్థను రద్దుచేసి కాంట్రాక్టు అధ్యాపకులను క్రమబద్ధీకరించాలన్నారు. పార్ట్ టైం అధ్యాపకులను రెండేళ్ల పాటు కాంట్రాక్ట్‌లో ఉంచిన తర్వాత వారిని కూడా క్రమబద్ధీకరించాలని పేర్కొన్నారు. సిపిఎస్ వ్యవస్థను రద్దుచేసి పాత పింఛను విధానాన్ని అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ హైదర్ అలీ, అధ్యాపకులు సూర్యనారాయణ రెడ్డి, కాంట్రాక్టు అధ్యాపకుల సంఘం నాయకులు లక్ష్మిరెడ్డి, విశ్రాంత అధ్యాపకులు వెంకటేశ్వర్లు, అధ్యాపకులు సంజీవరెడ్డి, వెంకటసుబ్బయ్య, నరసింహులు, వెంకట్రామిరెడ్డి, ప్రసాద్, రామ్మోహన్, అక్బర్, పాల్గొన్నారు.

మెగా జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలి

వీరబల్లి : ఈనెల9న రాయచోటి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో నిర్వహించనున్న మెగా జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని వైఎస్ఆర్ క్రాంతి పథం ఎపిఎం ఖాదరవల్లి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రాయచోటి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఉంటుందని తెలిపారు. జిల్లా ఉపాధి కల్పన, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, సీడాప్ ఆధ్వర్యంలో నిర్వహిస్తామన్నారు. నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ జీవితాలకు బంగారుబాట వేసుకోవాలని ఆకాంక్షించారు.

నిరుపయోగంగా ఉన్న బోరు

మరమ్మతులకు నోచని తాగునీటి బోరు

ఆరేళ్లుగా ట్యాంకర్లే ఆధారం.. పట్టని అధికారులు

ప్రజాశక్తి- బి.కొత్తకోట

తాగునీటి సమస్య పరిష్కారానికి బోరువేసి, అందులో నీరు పుష్కలంగా పడినప్పటికీ ఆరేళ్లగా మరమ్మతులకు నోచుకోకపోవడం శోచనీయం. వివరాల్లోకి వెళితే తంబళ్లపల్లి నియోజకవర్గం, బి.కొత్తకోట నగర పంచాయతీ పరిధిలోని బద్దిపల్లి గ్రామంలో గత ఆరేళ్లుగా నీటిని ట్యాంకర్లతో సరఫరా చేస్తున్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ తాగునీటి పరిష్కారం కోసం తమ గ్రామానికి బోరు వేశారని, అందులో రెండు ఇంచుల నీరు పుష్కలంగా పడిందని తెలిపారు. పంచాయతీ సిబ్బంది కొద్ది రోజులుపాటు ఆ బోరు ద్వారా గ్రామానికి నీటిని సరఫరా చేశారని పేర్కొన్నారు. బోరు మరమ్మతుకు గురి కావడంతో ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేయడం ప్రారంభించారని తెలిపారు. ఆరేళ్ల గడుస్తున్నా ఇప్పటి వరకు ట్యాంకర్ల ద్వారానే నీటిని సరఫరా చేస్తున్నారని, బోరుకు మాత్రం మరమ్మత్తులు చేయలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. బోరును మరమ్మతు చేయాలని పలుమార్లు అధికా రులకు విన్నవించినా వారు పట్టించుకున్న పాపాన పోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ట్యాంకర్ వచ్చిన వేళల్లో పనుల నిమిత్తం ఇంటి వద్ద లేకుండాఎక్కడికైనా వెళితే ఆరోజంతా నీళ్ల లేకుండా గడపాల్సిందేనంటూ వాపోయారు. ఇప్ప టికైనా ఉన్నతాధికారులు చొరవ తీసుకొని ఊరి బోరుకు మరమ్మతులు చేయించి నీటి సమస్యను పరిష్కరించాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తున్నారు.

కృత్రిమ అవయవాల పంపిణీ కార్యక్రమంలో విభిన్నప్రతిభావంతులు

కృత్రిమ అవయవాల పంపిణీ

ప్రజాశక్తి -పుల్లంపేట

ఒమేగా రెహాబ్ ఫెడరేషన్ సహకారముతో పుల్లంపేట విభిన్న ప్రతిభావంతుల సమైక్య సేవా సంఘ 11వ వార్షికోత్సవ, ప్రపంచవిభిన్న ప్రతిభావంతుల దినోత్సవం సందర్భంగా శుక్రవారం కృత్రిమ అవయవాల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఒమేగా రెహాబ్ ఫౌండర్ దినేష్ కుమార్ మాట్లాడుతూ విభిన్న ప్రతిభావంతులకు కృత్రిమ అవయవాలు అందించడం చాలా ఆనందంగా ఉందన్నారు. భవిష్యత్తులో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడానికి మావంతు సహకారం అందిస్తామని తెలిపారు. లబ్ధిదారుడు నరసింహులు మాట్లాడుతూ గతంలో వాకర్ పట్టుకొని నడిచేవాడినని ఇప్పుడు కృత్రిమ కాలు ఏర్పాటు చేయడం ద్వారా సొంతంగా నడవగలుగుతున్నానని అన్నారు. రాష్ట్ర నాయకులు రెడ్డప్ప మాట్లాడుతూ విభిన్న ప్రతిభావంతులకు సహాయసహకారములు అందించడం అనేది హర్షించదగ్గ విషయమన్నారు. సంఘ అధ్యక్షుడు మల్లు సుబ్బనరసారెడ్డి మాట్లాడుతూ ఒమేగా రెహాబ్ ఫౌండేషన్ మేము నిర్వహించిన కార్యక్రమాలన్నింటిలో కంటే ఈ కార్యక్రమం సంతృప్తినిచ్చిందని తెలిపారు.

రోడ్డు పనులు ప్రారంభం

ప్రజాశక్తి -మలకలచెరువు

రోడ్డు పనులు ప్రారంభిస్తున్న ప్రజాప్రతినిధులు

ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి సహ కారంతో గ్రామీణ రోడ్లు అభివృద్ధి చెందుతున్నా యని కోనేటివారిపల్లి సర్పంచ్ జయచంద్రకుమార్ అన్నారు. మండ లంలోని కోనేటి వారిపల్లి పంచా యతీ పెద్దఅంగడివారిపల్లి, చిన్నఅంగడివారిపల్లి, గొడ్డవులకోట గ్రామాల ప్రజలు గత కొన్ని సంవత్సరాలుగా గ్రామాలకు వెళ్లే రోడ్లు అధ్వానంగా ఉండ డంతో ప్రజలు చాలా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనేవారు. గడపగడపకు కార్య క్రమంలో భాగంగా గ్రామ ప్రజలు , సర్పంచ్ జయచంద్ర కుమార్ ఎమ్మెల్యే దృష్టికి రోడ్డు విషయం తీసుకువెళ్లడంతోస్పందించి రోడ్డు పనికి రూ.1.37కోట్లుతో 2.5 కిలో మీటర్లు రోడ్డు పనులకు శుక్రవారం భూమిపూజ చేసి పనులు ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపిపి సాయిలీల ఉమామహేష్, సర్పంచ్ జయచంద్ర కుమార్, మోడల్ స్కూల్ ఛైర్మన్ సుధాకర్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

నేడు కురబలకోట మండల సమావేశం

కురబలకోట : మండలంలో జరిగినటువంటి సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలపై శనివారం జరిగే సర్వసభ్య సమావేశంలో సమీక్ష ఉంటుందని ఎంపిడిఒ దిలీప్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారులు సమావేశానికి పూర్తి సమాచారంతో రావాలన్నారు. సమావేశానికి తప్పకుండా హాజరుకావలని సూచించారు.

బిఎల్‌ఒల సమావేశంలో మాట్లాడుతున్న తహాశీల్దార్ కళావతి

ఓటర్ల జాబితా ప్రక్రియ పూర్తి చేయాలి

ప్రజాశక్తి- తంబళ్లపల్లి

ఓటర్ల జాబితా ప్రక్రియను బిఎల్‌ఒలు త్వరగా పూర్తి చేయాలని తహాశీల్దార్ కళావతి ఆదేశించారు. శుక్రవారం తాహాశీల్దార్ కార్యాలయంలో బిఎల్‌ఓలతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బిఎల్‌ఒలు వారి వారి ఎన్నికల బూత్ కేంద్రం పరిధిలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించాలన్నారు. 18, 19 సంవత్సరాలు నిండిన యువతి,యువకులను ఎక్కువ శాతం ఓటర్ల జాబితాలో చేర్చేందుకు కృషి చేయాలని సూఐచించారు. కళాశాలు , గ్రామాలలో చైతన్య కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల ఓటర్ల జాబితాను కూడా ఈనెల 9వ తేదీ లోపు పూర్తి చేయాలన్నారు. అర్హులైన గ్రాడ్యుయేట్ల నుంచి దరఖాస్తు సేకరించి వాటిని క్షుణ్ణంగా పరిశీలించి ఓటర్ల జాబితాలో చేర్చాలన్నారు. సమావేశంలో ఆర్ఐ రవి, బిఎల్‌ఒలు పాల్గొన్నారు.

ఉర్దూ జూనియర్ కళాశాల ఏర్పాటుకు కృషి

నందలూరు : స్థానిక జూనియర్ కళాశాల ఏర్పాటుకు తన వంతు కృషి చేస్తానని జిల్లా వక్ఫ్ బోర్డు చైర్ పర్సన్ షేక్ కరిముల్లా సాహెబ్ అన్నారు. శుక్రవారం నందలూరు గ్రామపంచాయతీ సాబ్జుపీర్ సాహెబ్ 82వ ఉరుసు మహోత్సవం సందర్భంగా దర్శనార్థం నందలూరుకు వచ్చారు. జిల్లా ప్రధాన కార్యదర్శి సయ్యద్ అమీర్, మైనారిటీ పెద్దలు సుభాన్ భాషా, ఎంపీటీసీ కో ఆప్షన్ నెంబర్ కలీం, మైనార్టీ కన్వీనర్ మన్సూర్ అలీఖాన్, గ్రామపంచాయతీ వైస్ ప్రెసిడెంట్ పీఠాధిపతులు ఆయనకు శాలువా కప్పి ఘన స్వాగతం పలికారు.